వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 22, సెప్టెంబర్ 2024 16 పేజీలు




## సర్వేశాఖ అధికారులు పనితీరును మెరుగుపర్చుకోవాలి




జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

16లో..

# టెన్షన్.. టెన్షన్..

2 లో..



- ఆవిర్భావ దినోత్సవాలు జరపాలని మావోయిస్టు అగ్రనేతల పిలుపు...?
- అడవులను జల్లెడ పడుతున్న గ్రేహ్యాండ్స్ దళాలు
- భయం గుప్పిట్లో అడవి సరిహద్దు గ్రామాల ప్రజలు

ములుగు జిల్లా, ప్రభాతవార్త : గత కొంతకాలంగా మన్యంలో మావోయిస్టుల కార్యకలాపాల కట్టడికి పోలీసు బలగాలు పెద్ద ఎత్తున అడ్డుకట్ట వేస్తున్నాయి. చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాలైన ములుగు, భద్రాద్రి జిల్లాల సరిహద్దులలో మావోయిస్టుల ఉనికిని గ్రేహౌండ్స్ బలగాలు చాకచక్యంగా పసిగడుతున్నారు. గ్రేహ్యాండ్స్ బలగాల దాడులతో చెల్లాచెదురై ఆత్మ రక్షణలో పడ్డ మావోయిస్టులు సీపీఐ (మావోయిస్టు) 20వ, మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాలు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20 వరకు నిర్వహించాలంటూ మావోయిస్టు అగ్రనేతలు పిలుపున్విడంతో ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. వాడవాడల్లో మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాలు జరిపి అమరులను స్మరించుకోవాలని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. కీలక ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ ఏజెన్సీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

## ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణకై
# ప్రత్యేక బృందాలు



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16లో..

మహబూబాబాద్,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిసిపిఎన్డిటి యాక్ట్‌ను పక్కగా అమలు చేయడం కోసం ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పితో కలసి మాట్లాడుతూ ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబందిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

## పంతుళ్ళకు సమయపాలన
# పట్టదా..?



2 లో..

- సమయ పాలన లేకుండా విధులకు హాజరు
- సంఘాల పేరుతో నాయకులుగా చలమణి
- విధుల్లో నిర్లక్ష్యం,పాఠశాలల వేళల్లో దర్జాగా

నెల్లికుదురు, ప్రభాతవార్త : మండలంలో ఉన్న వివిద ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.కానీ కొన్ని నిత్యం ప్రజలతో ముడిపడి ఉన్న ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు వారివారి విధులు నిర్వర్తిస్తు ప్రజలతో నిత్యం ఉండటంతో ఆశాఖలకు సంబందించిన ఉద్యోగులు ఉదాహారణకు రెవిన్యు,పంచాయతీ రాజ్,పోలీస్ శాఖలకు సంబందించిన ఉద్యోగులకు నిత్యం ప్రజలకు అనుసందానంగా ఉండటంతో వారు విధులకు వస్తుండేది లేనిది ప్రజలు గమనిస్తుంటారు.ఈ క్రమంలో అయా శాఖలను సంబందించిన అధికారులు వివిద పనుల నిమిత్తం ఒక్క రోజు ఆ ఉద్యోగి విదులకు రాకపోతే ప్రజలు అసారు రాలేదా,రేపు వస్తాడా.. అని తెలుసుకుని ప్రజల పనులను చేసుకుంటుండంతో సంబందిత అధికారి వచ్చింది రానిది తెలుస్తుంది.

# టెన్షన్.. టెన్షన్..

మొదటిపేజీ తరువాయి

అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న వాజేడు, వెంకటాపురం, చర్ల, తాద్వాయి, మంగపేట, ఏటూరునాగారం ప్రాంతాల అటవీ గ్రామాల పరిధిలో అణువణువు గాలిస్తూ పోలీస్ కూంబింగ్ చేపట్టారు. దీంతో పోలీసు బలగాలు గొత్తికోయగూడెల అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు.

**అడవులను జల్లెడ పడుతున్న గ్రేహౌండ్స్ దళాలు..**

సిపిఐ (మావోయిస్టు) 20వ, మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాలు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20 వరకు నిర్వహించాలంటూ మావోయిస్టు అగ్రనేతలు పిలుపు నివ్వడంతో మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాన్ని విఫలం చేసేందుకు పోలీసు యంత్రాంగం దృష్టి సారించింది. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని కన్నాయిగూడెం, వాజేడు, పేరూరు వెంకటాపురం (నూగూరు), మంగపేట మండలంతో పాటు గోదావరి తీర ప్రాంత అంతర్ రాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతాల్లో ఇప్పటికే గ్రేహౌండ్స్, సీఆర్పీఎఫ్, కేంద్ర బలగాలు గ్రీన్ హంట్ పేరుతో కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. నక్సల్స్ కి గొత్తికోయెల్లు సహకరిస్తున్నారనే సమాచారంతో అటవీ ప్రాంతాల్లో వారి ఆవాసాలను లక్ష్యంగా చేసుకుని గూడాల్లో మావోయిస్టుల వాల్ పోస్టర్లు అంటించి సోదాలు, కార్డన్ సెర్చ్ చేస్తూ అనుమానితుల సమాచారం కోసం పోలీసు బలగాలు ఆరా తీస్తున్నారు. గొత్తికోయగూడెల ప్రజలతో సమావేశమై పరిచయంలేని అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని హెచ్చరిస్తున్నారు.

**ఏజెన్సీలో అలజడి :**

కంటిమీద కునుకు లేకుండా పల్లెలు నిద్రకాస్తున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని గూడేలలో ప్రజలు క్షణం ఒక యుగంలా గడుపుతున్నారు. మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాలు అడ్డుకోవాలని పోలీసు బలగాలు, ఆవిర్భావ దినోత్సవాలు అడ్డుకోవాలని పోలీసు బలగాలు, ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని మావోయిస్టులు చూస్తున్నారు. పోలీసులు బలగాలు నిత్యం అటవీ గ్రామాల్లో సోదాలు తనిఖీలు చేస్తుండడంతో జిల్లాలోని అటవీ సరిహద్దు గ్రామాల్లో ఏ క్షణం ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెంతున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న యువకులు గ్రామాలు విడిచిపోతున్నారు. అనుమానిత ప్రాంతాలలో పోలీసులు నిఘా పెంచడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాలు ముగిసే వరకు గ్రామాల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# మండల కేంద్రంలో పోలీస్ హై అలర్ట్



కొత్తగూడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : మండల కేంద్రాల్లో, పోలీస్ హై అలెర్ట్ నేటి నుంచి అక్టోబర్ 20 వరకూ మావోయిస్టు పార్టీ వార్షికోత్సవాలు, శుక్రవారం అంగడి కావడంతో మావోయిస్టులు, షాపుల వద్ద ఏమైనా మందు పాతరలు వదిలి వెళ్తారానే అనుమానంతో, వ్యాపార దుకాణ సముదాయాల ప్రాంగణాల్లో పోలీస్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు, మావోయిస్టు పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీసులు అప్రమత్తం నిత్యం వాహన తనిఖీలు గ్రామాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తూ అనుమానితుల వివరాలు సేకరిస్తున్నా పోలీసులు కొత్తగూడ, గంగారం, మండలాలపై ప్రత్యేక నిఘ విభాగంలో సిఐ బాబురావు, తనిఖీల్లో కొత్తగూడ ఎస్ఐ కుశకుమార్, స్పెషల్ పార్టీ పోలీసులు వున్నారు.

# సత్వరన్యాయమే కాదు.. సాయం కూడా చేస్తాం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**జి.రాజగోపాల్**



ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు సత్వరన్యాయమే కాకుండా ప్రకృతి విపత్తు బాధితులకి సాయం కూడా అందిస్తామని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.రాజగోపాల్ అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో 200 మంది వరద బాధితులకి నిత్యావసర సరుకులు, వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వరద బాధితుల నిమిత్తం కొంత సరకు పంపించిందని దానికి అదనంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మరికొంత సేకరించి జిల్లా రెవిన్యూ అధికారి ద్వారా అసలైన బాధితులను గుర్తించి 200 మంది బాధితులకి ఒక్కొటి 1700 రూపాయల విలువైన సహాయం అందిస్తున్నామన్నారు. ఈ విషయంలో సహకరించిన జిల్లా బార్ అసోసియేషన్, ఇతరులను ఆయన అభినందించారు. వరద బాధితులకు అందించిన సహాయ కిట్ ఒక్కంటిలో చీరె, దుప్పటి, లుంగి, టవలు, 10కేజీల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు ఉన్నాయని ఈ చిరు కానుకను బాధితులు న్యాయసేవాసంస్థ నుంచి స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వి.అపర్ణ, డి.రాంప్రసాదరావు, ఎం.అర్చ నకుమారి, కె.వి.చంద్రశేఖరరావు, ఎం.కల్పన, కె.దీప, వి.మాధవి, ఆర్.శాంతిలత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి చింతనిప్పు వెంకటేశ్, ఖమ్మం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గణేష్ తదితరులు బాధితులకి సరుకులు అందజేశారు.

**– ముగ్గురు దివ్యాగులకు చక్రాల కుర్చీలు అందజేత –**

బొక్కలగడ్డ ప్రాంతానికి చెందిన ముగ్గురు దివ్యాంగులు వరదలలో తమ చక్రాల కుర్చీలను నష్టపోయిన విషయం వార్త పత్రికల ద్వారా తెలుసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి ద్వారా వారికి శనివారం చక్రాల కుర్చీలతో పాటు నిత్యావసర వస్తువుల కిట్‌ను అందజేశారు.

# 28న జాబ్‌మేళా

**జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి**

ఖమ్మం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు ఎంట్రీ లెవల్ కెరీర్ అవకాశాన్ని అందించడానికి అనేక ప్రసిద్ధ దేశియ, ఎంఎన్‌సి యజమానులు, బ్యాంకింగ్ సేవలు ముందుకు వచ్చాయని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 28న స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.O

# పంతుళ్ళకు సమయపాలన పట్టదా .?

మొదటిపేజీ తరువాయి

అదే అధికారి వరసగా రాకపోతే పనులకోసం వచ్చిన ప్రజలే ప్రశ్నిస్తారు, ఈ సార్ ఎందుకు రావడం లేదు, ఆలస్యంగా వస్తున్నాడు, రోజు వచ్చినా కలువడం లేదని, మా పనికావడం లేదని ఈ క్రమంలో అధికారి ఉనికి తెలిసిపోతుంది, ఇలా కొన్ని ప్రభుత్వ శాఖలకు సంబందించిన అధికారులు నిత్యం కర్తవ్యంతో విధులు నిర్వర్తిసున్న అధికార శాఖల అధికారులు ఉన్నారు. కానీ ప్రజలకు కనపడకుండా సమయానికి వచ్చాం పోయాం, అక్కడి మీటింగ్ ఉంది, కాంప్లెక్సు మీటింగ్ ఉంది, ఈ సంఘం మీటింగ్ ఉంది అని ప్రజలకు ముడిపడిలేని పాఠశాలలకు చెందిన టీచర్లు ఎప్పుడు పాఠశాలలకు వస్తున్నారో.. ఎప్పుడు పాఠశాలలకు తాళం పెట్టి ఇండ్లకు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొందని మండల ప్రజల వాపోతున్నారు. స్థానికంగా నివాసం ఉండని ఉద్యోగులు ః సమయపాలన పాటించడం కోసం ప్రభుత్వం ఉద్యోగులు ఉద్యోగం చేసే నివాసం ఉండాలనే జీవోను తీసుకొచ్చింది. ముఖ్యంగా ప్రజలకు అనుసందానం ఉన్న శాఖల అధికారులు, ఉద్యోగులు సమయానికంటే ముందే వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి నేడు ఉంది, కానీ ఉపాద్యాయులు మాత్రం ఎవ్వరు అడిగేవారు లేరన్నట్లు వందల కిలోమీటర్ల దూరం నుండి అప్‌అండ్‌డౌన్ చేస్తు, సమయానికి బస్సులు టైంకు వస్తే బడికి వచ్చినట్లు లేకుంటే వారి టైం ఏ 10,11గంటలౌతుందో అబస్సుకు ఆటీచర్‌కే తెలువాలని, ఇక వచ్చిందే ఆలస్యం అంటే వందల కిలోమీటర్లు ఇంటికి తిరిగి వెళ్ళాల్సి ఉన్నందున మధ్యాహ్నం 2గంటలనుండే తిరిగి ఎప్పుడు వెల్దామా.. బస్స్ ఎప్పుడు వస్తుంది, త్వరగా వెళ్ళాలి అనే ఆలోచనతో పాఠశాలల్లో ఉన్న అకొన్ని గంటల్లో విద్యార్దులకు ఏమి భోదిస్తారని విద్యార్దుల తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రాల్లో పరిస్థితి ఏలా ఉన్నా మండలానికి చివరకు ఎక్కడో మారుమూల తండాల్లో ఉన్న పాఠశాలల పరిస్థితి గురించి చెప్పనక్కర్లెదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఇక సంఘాల పేరుతో, సమస్యల పరిష్కారం పేరుతో పేరుమోసిన సంఘ పెద్దలు మండల కేంద్రాలకు పరిమితం అవుతున్నారని పాఠశాలల వెళల్లో ఇతరత్రా ప్రదేశాల్లో పంతులకేమి పని అని, ఇంత తతంగం జరుగుతున్నా ఫలాన అధికారులు పర్యవేక్షణా ఏదని, పర్యవేక్షణ లేకనే ఇదంతా నడుస్తుందని, ఇలాగే కొనసాగితే భావిభారత పౌరుల పరిస్థితి ఏమిటీని, ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకుని, భావి భారత పౌరుల భవిష్యత్ తీర్చిదిద్దాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## జైనూర్ ఘటన బాధితురాలికి ప్రభుత్వం న్యాయం చేయాలని బంద్ ప్రశాంతం : తుడుందెబ్బ

కొత్తగూడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలో మొన్నం లీలాబాయి పైన ఆటో డ్రైవర్ ముగ్దుమ్ చేసిన అఘాయిత్యాన్ని నిరసిస్తూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ బంద్‌లో భాగంగా వర్తక వ్యాపార వాణిజ్య, సముదాయాలతో పాటు ఆర్టీసి, ప్రయివేట్, వెహికిల్స్ ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేయ శనివారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి మాట్లాడుతూ ఆదివాసులకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సంఘటన జరిగి నెల గడుస్తున్నా ప్రభుత్వం బాధితురాలికి ఎలాంటి న్యాయం చేయకపోగా కనీసం మానవత్వంను చాటుకోకపోవడం బాధకరంగా ఉందని ఆదివాసీల పైన రాష్ట్రములో అఘాయిత్యాలు జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించక పోవడం విచారంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసులపై ఇలాంటి దురఘటనలు జరుగుతున్నా ఆదివాసీ యం.యల్.ఎ.లు మంత్రులు, ఏమి పట్టనట్లుగా ఉండటం వారి చేతగాని తనానికి నిదర్శనం అని, ఆదివాసీల ప్రాంతం నుంచి ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారికి రాబోయే రోజుల్లో తగిన బుద్ది చెప్పేందుకు ఆదివాసులు సిద్ధం కావాలని వారు ఆదివాసీల ప్రాంతం పర్యటన చేసిన సమయంలో వారిని నిలదీయాలని బాధితురాలు నీలాబాయి పైన అకృత్యాలు చేసిన సదరు వ్యక్తిని ఉరి తీయాలని అదేవిధంగా వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఇకనైనా ఆదివాసుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మైనం వీడి ఆదివాసుల పరిరక్షణ అభివృద్ధితో పాటు భారత రాజ్యాంగ హక్కులు, చట్టాలను అమలు చేయడంలో ఏవిధంగా కట్టుబడి ఉంటుందో బహిరంగ ప్రకటన చేయాలనీ, లేని పక్షంలో దశల వారీ



## చిరు ధాన్యాల పోషణ మహోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని అక్కల్‌చెడ రాంసింగ్‌తండా హరియానాయక్‌తండా అంగన్‌వాడి కేంద్రంలో శనివారం చిరు ధాన్యాల సంవత్సరం- పోషణ మాసం కార్యక్రమ వేడుకలు అంగన్వాడి ఉపాధ్యాయురాలు సరిత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలకు తల్లులకు చిరు ధాన్యాల పోషక విలువలు వాటి ప్రాముఖ్యత వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు స్వరూప, ఏఎన్ఎం రాణి, పంచాయతీ కార్యదర్శి చేరాలు, అంగన్వాడి ఆయాలు జ్యోతి, ఆగమ్మ, ఆశ వర్కర్లు, రేణుక, భద్రమ్మ, చీనమ్మ, తల్లులు అనిత, మమత, అశ్విని, కల్పన, బాలికలు, లలిత, అఖిల, శిరీష పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు



*నెక్కొండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

నెక్కొండ పట్టణ వ్యాస్తవ్యులు కొమ్మారెడ్డి శేఖర్‌రెడ్డి దశ దిన కర్మకి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్లా పాపిరెడ్డి, మూసిన శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, ఈదునూరి ప్రభాకర్, గందం రాజు, తాళ్లపల్లి చెన్నకేశవులు కొల్లి కృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాను పట్టుకున్న పోలీసులు

*ఖానాపురం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో నాటుసారును రవాణా చేస్తున్న క్రమంలో నలుగురు పట్టుబడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాటు సారా నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఖానాపురం మండల కేంద్రం ప్రధానరహదారిపై కుంసోతు హతియా, మాలోతు నీలమ్మ, భూక్యశంకర్, వీరస్వామి అను బోటీమీదితండ, నాజీతండాలకు చెందిన నలుగురు వ్యక్తులు నాటు సారా రవాణా చేస్తున్న క్రమంలో పట్టుబడగా వారి వద్ద నుండి 30 లీటర్ల నాటుసారాతో పాటు రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది, స్వర్ణలత, శివరాజు, నాగరాజు, దిలీప్, రంజిత్, హైమద్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యం పెంపొందించాలి

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

విద్యార్థుల సామర్థ్యాం పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. విద్యార్థులు సాధించిన సామర్థ్యాలను ప్రదర్శించారు. చార్ట్స్, పొయమ్స్, రీడింగ్ సాధించిన ఫలితాలు, ప్రవర్తన, కోరిక అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లిదండ్రులకు ప్రభలుతున్న విషజ్వరాల నుండి ఏవిధంగా శిక్షణ పొందాలో తెలుపడం జరిగిందన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుశీల, మురళీధర్, మహేష్, సంధ్యారాణి, జుమ్మిలాల్, రజిని, అహ్మద్, ఎం.ఎ.అజీజ్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటి సీఈవోపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*




చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ చిట్టె రవిపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని జల్లి గ్రామానికి చెందిన రైతులు, జిల్లా సహకార అధికారికి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20న జరిగిన వార్షిక మహాసభలో 3వ వంతు సభ్యులు హాజరయ్యారన్నారు. వారికి 1 ఏప్రిల్ 2023 నుండి 31-03-2024 వరకు జరిగిన ఆడిట్ ఆదాయ వ్యవయాలు, వ్యాపార చెల్లింపులు వాటిలో అవకతవకలు జరిగాయన్నారు. తీర్మాణం ఆమోదించకుండా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గత ఆడిట్ రిపోర్టులో ఎన్నో అవకతవకలు ఉన్నాయన్నారు. అలాగే సహకార సంఘంలో జరుగుతున్న లావాదేవీలు, ఇతర కార్యకలాపాలపై దృష్టి పెట్టి విచారణ జరిపించి సహకార సంఘాన్ని కాపాడాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో తొగరు చెన్నారెడ్డి, మాజీ ఎంపిపి విజేందర్, యాట శ్రీను, పి.విజేందర్, ఎం.శంకర్, శుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉండాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉండి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేందుకు విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఏపీసీ చైర్మన్ లలిత పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎల్.సుధాకర్‌రావు అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ లలిత మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల విద్యాఆరోగ్య విషయంలో అనునిత్యం శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. అనంతరం ఐసిటిసి ప్రతినిధి వీరన్న మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాదులు వ్యాపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా మహిళా స్వయం సమృద్ధి కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను ఆ శాఖ ప్రతినిధి అర్షిత్ తెలియజేస్తూ గ్రామంలో 35మంది మహిళలు ఉచితంగా ఎంబ్రైడరీతో పాటు కుట్టు మషన్ శిక్షణ కార్యక్రమంలో పేరు నమోదు చేసుకున్నారని పాఠశాలలో ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని శిక్షణ పొందాలనుకునే మిగతా వారు 9951876697 అను మొబైల్ నెంబర్‌ను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన ప్రగతి నివేదికను, విద్యార్థుల హాజరు పట్టికను ప్రధానోపాధ్యాయులు ఎల్.సుధాకర్‌రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది నీలిమ, సుధాకర్, వినోద, రాజు, మహిపాల్, మహేందర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన

*దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వంగ అర్జున్, గొడుగు మల్లికార్జున్ లను అక్రమంగా అరెస్టు చేయడంపట్ల నిరసన వ్యక్తంచేస్తూ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిల్లా, నియోజకవర్గ నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా అక్రమ కేసు బనాయించిన వ్యక్తిపై పిటీష్ ఇచ్చి కేసునమోదు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి దయాకర్‌రావు వెంట జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## మహ్మదాపురం ప్యాక్స్ సొసైటి ఎరువుల ఆకస్మిక తనిఖీ

*దుగ్గొండి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని మహ్మదాపురం ప్యాక్స్ సొసైటి ఎరువులను శనివారం జిల్లా వ్యవసాయాధికారి అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎరువులు ఎలా విక్రయిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తిమ్మంపేట గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలించారు. మిర్చి తోటలను నాటే ముందు రైతులు దుక్కిలో ఎకరానికి 8 కిలోల చొప్పున ట్రైకోడర్మను వేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారులకు సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవి, ఏఈవోలు హనుమంతు, రాజేష్, రైతులు రవికుమార్, కొమురెల్లిలు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆనకట్టను ఎత్తు పెంచాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



భద్రాచలం ఆనకట్ట ఎత్తు పెంచాలని మండలంలోని ముద్దునూరు గ్రామ శివారు రామాంజనేయస్వామి ఆలయంలో రాములుస్వామి శనివారం దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరుపొందిన భద్రాచలం ఆనకట్ట ఎత్తు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భారీ వర్షాలు కురిసినప్పుడు అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు వరదల తాకిడికి నిరాశ్రుయులు కావడం జరుగుతుందన్నారు. ఒక్క ఐదు సత్రాలు నిర్మించి ఒక్కొక్క సత్రంలో వెయ్యి మంది ఉండే విధంగా నిర్మాణం చేపట్టి వసతి కల్పించాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన వృద్దులకు లిఫ్ట్ సిస్టమ్ ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. మల్లూరి దేవాలయంలో లిఫ్ట్ సిస్టమ్ నిర్మాణం చేసి భక్తులకు మెరుగైన సదుపాయం కల్పించాలన్నారు. ఈ దీక్షకు మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్‌గౌడ్ సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షుడు కందికొండ ఐలయ్య, వావిల్ల చేరాలు, రవి, కక్కెర్ల శంకర్ భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోషణ మాసోత్సవం

*తరిగొప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని స్థానిక రైతువేదిక భవనంలో అంగన్వాడీ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రంగమ్మ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్వో నాగేశ్వరచారి హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అధిక పోషకాలు ఉన్న ఆకుకూరలను ఆహారంగా తీసుకోవాలని అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే బాలామృతం తదితర సంపూర్ణ పోషకాహారాలను వినియోగించుకోవాలని ఆరోగ్యవంతమైన సమాజంకోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఏసీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ సుజాత, పల్లె దావఖాన డాక్టర్లు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సుధీర్ఘ పోరాటాల ఫలితమే కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా

**ప్రతి కాంట్రాక్ట్ కార్మికులకు వాటా చెల్లించాలి**

**సీఐటియు నాయకులు కంపేటి రాజయ్య**

*భూపాలపల్లి, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

సింగరేణిలో గత కొన్నేళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వాటాను చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం పట్ల సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర నాయకులు కంపేటి రాజయ్య అన్నారు. శనివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోని సింగరేణి పరిశ్రమలో గత కొన్నేళ్లుగా కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత కార్మికులతో సమానంగా బొగ్గు ఉత్పత్తిలో పనిచేస్తూ సంస్థ లాభాలను గడించుటకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో శాశ్వత



కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు భూగర్భంతో పాటు ఉపరితలంలో పనిచేస్తున్నందున సంస్థ నిర్ధేశించిన లాభాలను సైతం ఆర్జించటం జరుగుతుందన్నారు. గత కొన్నేళ్ల నుండి సింగరేణికి లాభాలు వస్తున్నాయంటే కాంట్రాక్ట్ కార్మికుల శ్రమతో అని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికి సింగరేణిలో అమలు చేయనప్పటికి కాంట్రాక్ట్ కార్మికులు తమ విధులు సక్రమంగా నిర్వహించటం వలన సింగరేణి సంస్థ లాభాల్లో పయనిస్తుందన్నారు. సీఐటియు గత కొన్నేళ్ల నుండి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటాను ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా ఎట్టకేలకు ఈ సారి కేవలం 5 వేలు లాభాల వాటా కింద సింగరేణి యాజమాన్యం ప్రకటించిందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల్లో 25000 మంది కార్మికులు ఉండగా వారందరికి లాభాల వాటా కింద 5 వేలను అందజేయాలని కోరారు. తొలి సారిగా కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి వారికి లాభాల వాటా కింద 5 వేలను ఇవ్వాలని సూచించిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఇతర మంత్రులు, సింగరేణి అధికారులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కంపేటి రాజయ్య ప్రకటించారు.

## కుక్కల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**-గణపురం మండలకేంద్రంలో చోటుచేసుకున్న ఘటన**

**-చికిత్స నిమత్తం బాధితులను ఆసుపత్రికి తరలింపు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మడంలకేంద్రంలో వీధి కుక్కలు ఇద్దరిని తీవ్రంగా గాయపరిచిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గణపురం మండలకేంద్రానికి చెందిన సంపంగి సమ్మయ్య, అల్లెపు దేవాన్స్‌లపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గణపురం మండలకేంద్రంలోని వడ్డెర కాలనీలో ఈసంఘటన చోటు చేసుకుంది. ఇంటి సమీపంలో ఉన్న ఇద్దరిపై కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరికీ తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే వారిని 108వాహనంలో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

## అప్పుల బాధతో చికెన్ వ్యాపారి ఆత్మహత్య

*రేగొండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



రేగొండ మండలకేంద్రానికి చెందిన ఓ చికెన్ వ్యాపారి ఆర్థిక ఇబ్బందులతో వేములవాడలో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలకేంద్రంలో చికెన్ వ్యాపారం చేసే కరుణాకర్ రెడ్డి ఇటీవల అప్పుల బాధకు గురై నెల రోజుల పాటు పరారయ్యాడు. తర్వాత గ్రామానికి చేరుకొని అందరి అప్పులు చెల్లిస్తానని నమ్మబలికాడు. కానీ ఇటీవల అప్పుల బాధకు గురై వారం రోజుల క్రితం మళ్లీ పరారయ్యాడు. సుమారు 3కోట్ల రూపాయలు అప్పులు అయినట్లు సమాచారం. కాగా చివరికి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య శ్రీదేవి, ఇద్దరు కుమారులు ఉన్నటులన తెలిసింది. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. మృతునికి అప్పులు ఇచ్చిన వారంతా ఆందోళనకు గురవుతున్నారని తెలిసింది.

## డంపింగ్ యార్డు అనుకుంటే పొరపాటే..!

*మహాముత్తారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తచెదరాన్ని ట్రాక్టర్ ద్వారా జమచేసి రోడ్డు పక్కనే జన నివాసాల ప్రాంతంలో వేయడంతో గ్రామ ప్రజలకు, ప్రయాణీకులకు తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. డంపింగ్ యార్డును వదిలేసి ఇలా రోడ్డు పక్కన గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తను వేయడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధుల భారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటుంటే గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేక మంది అనారోగ్యాల భారిన పడే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న సమస్యపై వెంటనే పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కాటారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుబ్బయ్యపల్లి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మరణించిన సంఘున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన గువ్వల రవి(35) అనే వ్యక్తి స్థానికంగా హమాలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో శనివారం ఉదయం స్వంత పనుల నిమిత్తం తనయొక్క ద్విచక్ర వాహనంపై చింతకాని క్రాస్ వద్దకు వచ్చి మధ్యాహ్న సమయంలో అదే వాహనంపై ఇంటికి తిరిగి వెల్తున్న క్రమంలో తన వెనుకాల వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో రవి రోడ్డుపై ఎగిరి పడడంతో పాటు శరీరంపై పలు చోట్ల గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. అటువైపుగా వెళ్లిన పలువురు గమనించి రవి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తి అతి వేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ వచ్చి రవి వాహనాన్ని ఢీకొట్టడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలుపడంతో పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడు రవికి భార్య సుమలత, కుమారులు రఘువరణ్, రక్షిత్, రాహూల్ ఉన్నారు. రవి భార్య సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు పాటుపడాలి

**-పద్మాశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు**

*కాటారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి కూడలిలలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను పద్మాశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పద్మశాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ..కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు మాచర్ల రాజేందర్, పలి అశోక్, కుసుమ సమ్మయ్య, కొండా వెంకటేశ్వర్లు, దాసరి గట్టయ్య, పల్నాటి బలరాం, మాచర్ల రాజయ్య, వలస వెంకటేశ్వర్లు, దోమల రాజశేఖర్, ఎలగం రవీందర్, అమృత సంతోష్, దానం మొగిలి, పినగాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.






**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం**

## ఐఎన్‌టియుసి కృషితో లాభాల వాటా సాధన

*భూపాలపల్లి, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులను శ్రమను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ చొరవతో లాభాల వాటాను 33 శాతం సాధించటం జరిగిందని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అన్నారు. పట్టణంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2023=24 ఆర్థిక సంవత్సరంలో 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి37500 కోట్ల టర్నోవర్‌తో 2388 కోట్ల నిఖర లాభాలను సాధించిందని, అందులో నుండి 33 శాతం అనగా రూ.788 కోట్లు చెల్లించనుండగా ఒక్కో కార్మికునికి 190000 గరిష్టంగా అందనున్నాయని తెలిపారు. అంతే కాకుండా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తొలిసారిగా ఒక్కోక్కరికి రూ. 5 వేల చొప్పున అందజేయనున్నారని ఇందుకు ఐఎన్‌టియుసి కృషి ఎంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ బి జనక్‌ప్రసాద్, కోల్‌బెల్ట్ ప్రాంత ఎంఎల్ఎలు హాజరు కాగా సీఎం లాభాల వాటాపై ప్రకటన చేశారని, లాభాల వాటాను సింగరేణి కార్మికులకు దసరా పండుగలోపు చెల్లించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాంను ఆదేశించటం జరిగిందన్నారు. అంతే కాకుండా కార్మికుల సమిష్టి కృషితో నిర్ధేశిత లక్ష్యంను గత ఆర్థిక సంవత్సరంలో చేరినందున వాటాను అందజేయటం జరుగుతుందన్నారు. కార్మికుల కోసం నూతన క్వార్టర్స్ నిర్మాణం, సూపర్ స్పెషాలిటి ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రజాపాలనలో కార్మికుల కోసం కోటి రూపాయల ప్రమాద భీమా వచ్చిన నెలల వ్యవదిలో ప్రకటించి కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వంగా పేరు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి రాజేందర్, రాజేష్‌ఠాకూర్, సదయ్య, బి అశోక్, వేణుగోపాల్, రాంబాబు, చిర్ర రాజేష్, బండి శ్రీనివాస్, బేరి రాజయ్య, గట్టు రాజు, లక్ష్మినారాయణ, కుమారస్వామి, హరికృష్ణ, పొనగంటి కృష్ణ, ఎండి మోహిన్, మాతంగి రమేష్, బండి వెంకటేష్, సోతుకు సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## పిడుగుపాటుకు గేదేలు మృతి

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*



పిడుగుపాటుకు గురై రెండు గేదేలు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. గోపాలపురం గ్రామానికి చెందిన బాదితుడు చింతల కోటేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం కోటేశ్వరావు అనే రైతుకు చెందిన రెండు గేదేలను గ్రామసమీనంలోని ఆంగోత్ తండా గ్రామం సమీపంలో మేతమేస్తుండగా ఒక్కసారిగా ఉరుమి పిడుగుపడి మృతి చెందాయని తెలిపారు. మృతి చెందిన గేదేలు సుమారు 2లక్షల రూపాయల విలువ చేస్తాయని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. సంబందిత అధికారులు మృతి చెందిన గేదేలను పోస్ట్‌మార్టం నిర్వహించారు. ప్రభుత్వం ఎక్సిగ్రేషియా చెల్లించి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామాల స్వచ్ఛతలో భాగస్వాములు కావాలి

*మహాముత్తారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

ఈనెల 17నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహాముత్తారం శాఖ కార్యనిర్వహణాధికారి సంతోష్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఈసందర్భంగా శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామ, పట్టణ విధులలో పరిసరాల పరిశుభ్రత ముఖ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అకౌంటెంట్ సాయి రామ్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ బాలకృష్ణ, రాజేష్, సిబ్బంది రమాకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం తన శ్వాసను వదిలిన బాపూజి లక్ష్మణ్

*సంగెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన తుది శ్వాసవరకు పోరాడిన మహోన్నతుడు బాపూజి కొండా లక్ష్మణ్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సంగెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల నరహరి అన్నారు. ప్రత్యేక తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్‌బాపూజి యొక్క 105వ వర్ధంతి సందర్భంగా సంగెం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజి వర్ధంతి వేడుకలను నిరాడంబరంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరహరితో పాటు కొండా లక్ష్మణ్‌బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి సంఘ సభ్యులు ఘనంగా నివాళ్లర్పించారు. బాపూజి లక్ష్మణ్ అమరహై అని నినాదాలు ఇచ్చారు. అనంతరం నరహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తట్టుకోలేక ప్రత్యేక తెలంగాణ సాధన కోసం నాడు ఎందరో మహానేతలు స్వార్ధ్య తత్వం లేకుండా కేవలం తెలంగాణ బిడ్డల కోసం తెలుగు ఉద్యమాన్ని ప్రారంభించారని అందులో లక్ష్మణ్‌బాపూజి ముందుండి పోరాటం సాగించారని నాటు ఉద్యమ తీరు తెన్నులు వేరు నేటి ఉద్యమ తీరు తెన్నులు వేరని ఆనాటి



మూడు తరాల ఉద్యమకారులు స్వచ్ఛందంగా పోరాటం చేసి తెలంగాణ కోసం తమ జీవితాలను అంఖితం చేశారన్నారు. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం లక్ష్మణ్‌బాపూజి, తమ మంత్రి పదవిని త్యాగం చేసి 90ఏళ్ల వయసులో కూడా జంతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో కూడా దీక్ష చేసిన మహా గొప్ప తెలంగాణ వాది అని ఆయన కొనియాడారు. నాడు లక్ష్మణ్‌బాపూజి త్యాగం చేసి ఉద్యమం చేస్తే నేడు మంత్రి పదవి దక్కలేదనే అక్కసుతో స్వార్ధ్యంతో కూడిన తెలంగాణ ఉద్యమాన్ని నడిపి ఉద్యమంలో తెలంగాణ నిరుపేద బిడ్డలైన ఉద్యమకారులు ఎంతో ప్రాణాలు అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే చివరికి దానిని అనుభవించింది ఓ దొర కుటుంబమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మలి దశ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో కొండా లక్ష్మణ్ రాజీపడకుండా హైదరాబాద్ నడిబొడ్డు జలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశయంగా పోరాటంలో తెలంగాణ ప్రజలందరికి నిలువ నీడ కోసం తృణ ప్రాయంగా ఇచ్చిన తెలంగాణ యోదుడని కొనియాడారు. నాటి తెలంగాణ అమరవీరులు, నేటి తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితమే మనకు సిద్ధించిన తెలంగాణ రాష్ట్రమని, నాటి, నేటి ఉద్యమ వీరుల త్యాగాలకు రుణపడి ఉంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. కొండా లక్ష్మణ్‌బాపూజిని వర్ధంతిని ప్రభుత్వ అధికారికంగా పాటించి సెలువు దినంగా పాటించాలని బాపూజి ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇప్పకాయల రమేష్‌బాబు, విజయ్‌ప్రకాష్, మనోహర్, లక్ష్మీనర్సయ్య, అందె కృష్ణమూర్తి, కే.సంపత్, బిట్ల శ్రీనివాస్, రామకృష్ణలక్ష్మణ్, తిరుపతి, వేణు, ప్రసాద్, బిక్షపతి, కోదాటి ప్రసాద్, నల్ల రాజు, శివశంకర్, మదుసూదన్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి

**-ఆటో డ్రైవర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

గురువారం మధ్యాహ్నం హనుమకొండ ఆర్టీసి డిపోకు చెందిన ఏపీ 28జడ్4579 బస్సుతో గంధం సారంగపాణి అనే ఆర్టీసి డ్రైవర్ హనుమకొండ బస్టాండ్ నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి వేలేరు పీసరు డ్యూటి చేయుచుండగా మడికొండ హైస్కూల్ సమీపంలో బట్టుపల్లికి చెందిన కొమ్ము ప్రశాంత్ అను ఆటో డ్రైవర్ తప్పతాగి ఏపీ36టిబి2682 ఆటోను నడుపుతూ ఆర్టీసి బస్సుకు ఆటోను అడ్డంగా పెట్టి డ్రైవర్ గంధం సారంగపాణినీ చెప్పరాని అసభ్య పదజాలంతో బస్సు పక్కకు పెట్టరా అంటూ వచ్చి బూతులు తిడుతూ బస్సు అద్దంపై రాళ్లతో దాడి చేయడం మొదలుపెట్టాడు. ఈ హఠాత్తు సంఘటనతో బస్సు డ్రైవర్‌తో పాటు బస్సులోని ప్రయాణికులు ఆటో డ్రైవర్ తాగి ఉండటానికి గమనించి ఆటో డ్రైవర్‌ని సందాయించబోతుండగా మరిన్ని బూతులు తిడుతూ బస్సు అద్దంపై రాళ్లు రువ్వడంతో బస్సు యొక్క ముందు ఎడమ అద్దం క్రాక్ ఇచ్చింది. వెంటనే ఈ సంఘటనపై మడికొండ పోలీస్ స్టేషన్లో ఆర్టీసి డ్రైవర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి సంఘటనపై విచారణ జరిపి మడికొండ పోలీస్ స్టేషన్ శనివారం ఆటో డ్రైవర్ కుమ్ము ప్రశాంత్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్‌బాపూజీ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రోజున నాయకులు మాజీ కార్పొరేట్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా ఒదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం కేసిఆర్ నాటి టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణకు జల దృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్దత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని గుర్తు చేశారు. కేసిఆర్, జయశంకర్‌లతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్‌బాపూజి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్లు సంగారెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్, పులి రజినీకాంత్, ముదిరాజ్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేవ్వర్‌రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడుతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుషురాములు, విజయ్, రాజు, శ్రీధర్‌రావు, జనకిరాములు పాల్గొన్నారు.

## రాక్ పైథాన్‌ను పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

*శాయంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాటశాలలో రాక్ పైథాన్ తరగతి గదిలోకి వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో స్పందించిన అటవీశాఖ అధికారులు బాటికల పాఠశాలలో చిత్తడిగా ఉన్న ప్రాంతంలో సుమారు 8 అడుగుల పొడవు, 20 కిలోల బరువున్న రాక్ పైథాన్ అటవీక్షేత్రాధికారి బిక్షపతి ఆదేశాల మేరకు శాయంపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శివప్రసాద్ బోయ రాజుల సహకారంతో రాక్ పైథాన్‌ను పట్టుకొని కోటిపల్లి గ్రామ శివారు అడవిలో వదిలినట్లు అధికారులు తెలిపారు. రాక్ పైథాన్ వల్ల పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది లేదని రాక్ పైథాన్‌లాంటి ప్రాణాలకు ఎలాంటి హాని తలపెట్టవద్దని వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందిస్తే వాటిని పట్టుకొని అడవిలోకి వదిలేస్తామన్నారు. అడవిలో నివసించే ఏ జీవికైనా హాని తలపెడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## కొండా వర్ధంతి వేడుకలు

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*



ముల్కనూర్‌లో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున ప్రజా గ్రంథాలయంలో కమిటీ సభ్యుడు డాక్టర్ యదులాపురం తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అతిథులు పాల్గొని కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఉద్యమ నాయకుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని వదిలేసిన మహనీయుడని తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ప్రమోద్‌రెడ్డి వీరేశం బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ మూల రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పితృవియోగం

**-పరామర్శించిన**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*రాయపర్తి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తండ్రి బానోతు కేవులనాయక్ శనివారం అనారోగ్యంతో మరణించారు. ఈసందర్భంగా ఆయన భౌతికకాయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేబానోతు శంకర్‌నాయక్‌తోపాటు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి పూసమధు, చెందు రాము, అష్రఫ్, బొడ్డురంగయ్య, పాము మనోహర్, బండపల్లి వెంకటయ్య, అఖిల్, గ్రామపార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళ్లు

*శాయంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



రాష్ట్ర సాధన కోసం అనునిత్యం పరితపించిన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, ప్రపంచ రెడ్డి, బాసని రవి, భిక్షపతి, రాజు, కట్టయ్య, మార్కండేయ, వలసదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో....:** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు వంగర సాంబయ్య ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాస్, చిందం రవి, కందగట్ల సంతోష్, మార్త సుమన్, నామని భద్రయ్య, సామల రమేష్, కొండబత్తుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరళిస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు

*పర్వతగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలో అక్రమంగా గంజాయిని తరళిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో మూడుచక్రం తండాకు వెళ్లు దారిలో చిన్నగుట్ట వద్దకు చేరుకోగానే అనుమానస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులైన అక్కల నితిన్, మున్జంపెల్లి కార్తిక్ అను ఇద్దరు వ్యక్తుల వద్ద తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 838 గ్రాముల గంజాయి రూ.20950 స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరళజంచారని మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ దాడుల్లో డీసీపీ ఈస్ట్ జోన్ పీ.రవీందర్, ఏసీపీ మామునూరు బీ.తిరుపతి, సీఐ బీ.రాజగోపాల్, ఎస్ఐ ప్రవీణ్‌లు ఉన్నారు.

# వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రొసీడింగ్ పై పున: సమీక్షించాలి

పెండింగ్ డీఏలు ఇచ్చి, సిపిఎస్‌ను రద్దు చేయాలి

పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు కొయ్యడ సురేందర్

**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నుండి విడుదలైన వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రొసిడింగ్ పై ప్రభుత్వం పున: సమీంచాలని పీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యడ సురేందర్ అన్నారు. ప్రత్యేకమైన ప్రాథమిక పాఠశాలల్లో ఇలాంటి అంసబద్ధ మైన నిర్ణయాల వల్ల విద్యా వ్యవస్త కుంటుపడుతుందని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికే ఒక ఉపాధ్యాయుడు మండలం నుంచి జిల్లా నుంచి వస్తున్న సమాచార క్రోడీకరణ ఆన్‌లైన్ వర్క్‌లో బిజీగా ఉంటున్నారు. ఇక ఒక ఉపాధ్యాయులతో 60 మంది పిల్లలకు బోధన ఎలా సక్రమంగా జరుగుతుందో అధికారులే ఆలోచించాలి. అదే విధంగా అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో కూడా ప్రతి సబ్జెక్టు కు ఒక టీచర్ ఉండాల్సి ఉందేనని అన్నారు. దీనిపైన ప్రభుత్వం పునరాలోచన చేయాలని పీఆర్టీయు తెలంగాణ సంఘ పక్షాన కోరుచున్నాము. వాస్తవంగా కొన్ని పాఠశాలల్లో అవసరానికి మించి ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. వాస్తవంగా కొన్ని పాఠశాలల్లో అవసరానికి మించి ఉపాధ్యాయులు ఉన్నారని, డెఫినిట్‌లీ వారిని పక్క పాఠశాలలో అవసరం ఉన్న పాఠశాలలో డిప్యూటేషన్ వేయడం ను మేము స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఎలాగో రాబోయే అతి కొద్ది రోజుల్లోనే నూతన ఉపాధ్యాయుల నియామకం డీఎస్సీ ద్వారా అవుతుందని, ఒకవేళ



అది ఆలస్యం అవుతుందని అధికారులు భావిస్తున్నట్లయితే అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను ఇవ్వా ల్సిందిగా సంఘం పక్షాన కోరుచు న్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి సారి విద్యాశాఖలో అన్యాయానికి గురవుతుంది కేవలం ఎస్జీటీలే. కాబట్టి ఎస్జీటీల పక్షాన వారి ప్రతి డిమాండ్ సాధన ఉద్యమంలో పీఆర్‌టియు తెలంగాణ వెన్నంటే ఉంటుందని తెలియ జేస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయం పైన మరొక్క సారి పునరాలోచించాలని పీఆర్టీయు తెలంగాన సంఘం పక్షాన ప్రాతినిధ్యం చేస్తున్నామని అన్నారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర కేబినేట్ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల ప్రస్తావన లేదని, మరియు ఎన్నికల ముందు హామీ ఇచ్చినటువంటి సీపీఎస్ ను రద్దు చేయాలనే అంశాన్ని ప్రస్తావించలేదని అన్నారు. ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీని ప్రజా ప్రభుత్వం 10 నెలలైనా పట్టించు కోలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని, సిపిఎస్‌ను రద్దు పరిచి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

పరిరక్షణ కమిటీ ఏర్పడటం అభినందనీయం

వెంకటాపూర్ ఎంపీడీఓ జిమిడి రాజు

పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తా

పరిరక్షణ కమిటీ కార్యదర్శి రమణాకర్ రాజు



**వెంకటాపూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పై ఉందని వెంకటాపూర్ ఎంపీడీఓ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఎస్. రవి, ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కారుపోతుల యాదగిరిల ఆధ్వర్యంలో ఏర్పాటైన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద్భంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లీషు మీడియ పుస్తకాలను, ఆట వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సరస్వతి నిలయం రూంను ఎంపీడీఓ, ప్రియనేస్తం ట్రస్టు అధ్యక్షులు పింగిలి నాగరాజు, పరిరక్షన కమిటీ అధ్యక్షులు కారుపోతుల యాదగిరిలు కలిసి ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తరగతి గదిని విద్యార్థుల కోసం ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని చూసి పులకించిపోయారు. కాగా పాఠశాలలో పనిచేసి రిటైర్ అయిన జగన్నాథ రాజు కుమారుడు రమణాకర్ రాజు, పాఠశాల ఆటస్థలం ను మోరం పోయించి లెవల్ చేయిస్తానని, పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రియనేస్తం ట్రస్టు నాగరాజు ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సుమారు 90 మందికి ఆదివారం ఉచితంగా బ్లాంకెట్స్ అందజేస్తామని వారికి కూపన్లు అందజేశారు. ఈ సమావేశంలో పరిరక్షణ కమిటీ నాయకులు కొండ తిరుపతి, రేపాల సత్యనారాయణ, అంతటి రాము, సర్వర్ అహ్మద్, మూడు వీరేష్, తండ రమేష్, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సాంబయ్య, కొండ్ల క్రిష్ణమూర్తి, సుదాకర్, బండి సురేష్, శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్తుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు సాయితేజ ఎంపిక

*వెంకటాపూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :*



మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన గోగు సాయి తేజ జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి తేజ ఈనెల 14, 15, 16 వ తేదీలలో నిర్మల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్తాయి పోటీలకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1, 2 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో సాయి తేజ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ తనాఉ క్రీడల్లో రాణించడానికి ఎల్లవేళలా ప్రోత్సహించిన పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, పీడీ వెంకటేశ్వర్ రెడ్డి, పీఈటీ పసర గొండ భాస్కర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కట్ల సదయ్య, ఉపాధ్యాయులు సురేష్ బాబు, రామ్ రెడ్డి, యాదగిరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# దామెరలో పోషణ మాసం ఏర్పాటు

-హాజరైన సీడీపో సూపర్‌వైజర్



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** మండలంలోని దామెర గ్రామంలో అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పోసన మాసానికి ముఖ్యఅతిధులుగా హాజరైన భీమాదేవరపల్లి ప్రాజెక్టు అధికారి సీడీపీఓ స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోసనమాసములో భాగంగా బాలింతలు గర్భవతులకు, పిల్లల తల్లులను కిషోరా బాలికలకు ఉద్దేశించి మాట్లాడారు. గర్భవతులకు బరువు తక్కువ పిల్లలకు అవర్‌నెస్ కల్పించి సరైన పద్ధతిలో పౌష్టికాహారము తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వరూప, సూపర్వైజర్ ప్రసున, గ్రామ కార్యదర్శి చిదురాల రాజేష్, ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్లు సాతూరి ప్రేమలత హింగే త్రివేణి, శ్యామల, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు నిరజా, శ్రీలత, నర్మద, కవిత, శ్రీలత, ఆయాలు మేరమ్మ, లలిత, రమా తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# మైనింగ్, మణికంఠ లారీల కారణంగా తీవ్రంగా ధ్వంసమైన పెద్ద చెరువు రోడ్డు

ఏఐకేఎఫ్ కిషన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండెబోయిన చంద్రయ్య



**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు మండలం మల్లంపల్లి పెద్ద చెరువుకు వెళ్లే దారి మైనింగ్, మణికంఠ లారీల కారణంగా రోడ్డు తీవ్ర స్థాయిలో ధ్వంసమైంది. పెద్ద చెరువుకు వెళ్లే రైతులు బండ్లు, టూ వీలర్ వెహికిల్స్ వెళ్లలేని దుస్థితి నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి కింద పడుతూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు రోడ్డును మరమ్మతు చేయాలని ఏఐకేఎఫ్ కిషన్ ఫెడరేషన్ గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ మణికంఠ రైస్ మిల్లు యజమాని సుధాకర్ రెడ్డి, మైనింగ్ యజమానులు రోడ్డును వారి యొక్క లారీలు నిత్యం అధిక లోడుతో నడువడం వలన లోతైన గుంటలు ఏర్పడ్డాయని, ఈ గుంటలు కూడా రవాణ చేసే విధంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. పెద్ద చెరువు రోడ్డు ధ్వంసానికి కారణమైన మైనింగ్ యజ మానులు, మణికంఠ రైస్ మిల్లు యజమాని సుధాకర్ రెడ్డిలు వెంటనే రోడ్డుపైన ఉన్న గుంటల్లో మొరం పోసి రైతుల ప్రాణాలను కాపాడాలని, బాటసారులకు సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ మేరకు



ఏఐకేఎఫ్ కిషన్ ఫెడరేషన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా మైనింగ్ యజమానులకు, రైస్ మిల్లు యజమానులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండెబోయిన చంద్రయ్య, గ్రామ కమిటీ సభ్యులు బోయిన సాంబయ్య, వడ్లూరు వెంకటేశ్వర్లు, ఇమ్మడి ప్రవీణ్, కొత్తపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాదారులకు అవగాహన సదస్సు

-హాజరైన బ్యాంకు మేనేజర్లు



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** మండల కేంద్రంలో బ్యాంక్ మేనేజర్ శ్రీ ఆఫీజ్ అధ్యక్షతన, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కోతులనడుమ శాఖ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి గ్రామం కూడలి వద్ద రోడ్ షో నిర్వహించారు. ఇట్టి రోడ్ షోలో భాగంగా తమ బ్యాంక్ కల్పిస్తున్న ఋణసదుపాయాలు, డిపాసిట్ సేవలు, ఇన్సూరెన్సు సేవలు గురించి వివరించారు. తమ బ్యాంక్ తక్కువ వడ్డీకి ముద్ర లోన్స్ పీఎం ఈజీపీలోన్స్ గృహ రుణాలు, వాహన రుణాలు, బీజీనెస్ విద్యా రుణాలు తదితర అందజేస్తున్నామని, డిపాసిట్స్ మీద అధిక వడ్డీ మా బ్యాంక్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ సేవలను, ఖాతాదారులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీబీ ఎలా బోతారం మేనేజర్ పద్మ, ఏఎం హేచ్చు, జమ్మికుంట మేనేజర్ రాము, ప్రాసెసింగ్ ఆఫీసర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీలో టెన్షన్...టెన్షన్.....?

నేటి నుండి అడవుల్లో మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు
విజయవంతం చేయాలని జెఎండబ్ల్యూబిపి కమిటీ పిలుపు
ఈ క్రమంలో జిల్లా అంతా హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు
అన్ని ప్రధాన రహదారుల్లో ముమ్మర వాహన తనికీలు
ఏజెన్సీ అంతా మోహరించిన గ్రౌహౌండ్స్ బలగాలు



**మేడారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాల్లో మళ్లీ టెన్షన్ ... టెన్షన్ నెలకొంది. ప్రధాన రోడ్లపై పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారు. అనుమానంగా కనిపిస్తున్న వ్యక్తులను విచారించి వదిలేస్తున్నారు. ఇదిలా ఉండగా, మావోయిస్టుల వారోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. నేటి నుండి మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు . మావోయిస్టు పార్టీ ఆవిర్భవించి 20 ఏళ్లు కావొస్తుంది. ఏజెన్సీ అడవులతో పాటు దండకారణ్యం, సరిహద్దు అడవులు,ఛత్తీష్‌ఘడ్ ప్రాంతాల్లోని అడవుల్లో ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించడానికి సిద్ధమైనట్లు తెలిసింది. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అడవులకు వెళ్లే అన్ని దారులను శత్రువు దుర్భేజ్యంగా రూపొందించినట్లు తెలిసింది . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపి ముక్త కంఠంతో ఖండించాలని తెలిపారు. పీడిత, తాడిత ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్‌ల పేరుతో హత్యలు చేస్తున్నారని ఆ ప్రకటనలో ఆరోపించారు. ఎన్‌కౌంటర్ల పేరుతో అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమై జిల్లా అంతటా హై అలర్ట్ ప్రకటించారు. అన్ని రహదారులన నిర్భందించారు. హైవే రహదారులపై వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టణాల నుండి పల్లెలకు వెళ్లే వాహా నాలను పరిశీలించి అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని వదిలేస్తున్నారు. అదే విధంగా గ్రేహౌండ్స్ పోలీసులు ప్రధాన రహదారుల్లో మోహా రించారు. అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేసినట్లు తెలిసింది. భారీగా పోలీసులు మోహరించడంతో ప్రయాణికులు భయాం దోళన చెందుతున్నారు. అంతే కాకుండా ఇన్‌ఫార్మర్‌లను, మావో యిస్టుల పార్టీలకు టార్గెట్‌గా ఉన్న రాజకీయ నాయకులను అప్రమత్తం చేశారు. ఇళ్లల్లో ఉండకూడదని, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఇన్‌ఫార్మర్లు, టార్గెట్‌లను గతంలోనే మావోయిస్టు పార్టీ హెచ్చరించింది. ఈ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకుల్లో టెన్షన్ . టెన్షన్ నెలకొంది.

# మూల వాసులపై ముప్పేట దాడులా....?

ఆదివాసీ మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి
ఆ దుర్ఘటనపై మండి పడుతున్న తాడ్వాయి మండల కమిటీ
ప్రధాన రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించిన వైనం
నేటి రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలి



**మేడారం,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** మూలవాసులపై ముప్పేట దాడులా ... ఇతర కులాల వారు ఆదివాసీలపై దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని తుడుం దెబ్బ జిల్లా కమిటీ ప్రశ్నించింది. తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల నుండి ఆదివాసీ యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తుడుం దెబ్బ జెండాలు చేత బూని నిరసన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఆవ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. ఏడాది కాలంపాటున ఆదివాసీ మహిళలు ప్రశాంతంగా జీవిస్తున్నారని, మళ్లీ మహిళలపై, అరాచకాలు,అత్యాచారాలు, దౌర్జన్యాలు చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలక పక్షంలో ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఆదివాసీ ఎంపిలు, ఆదివాసీ మంత్రులు ఉన్నప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గు చేటన్నారు. భూమిపై మానవుడు జన్మించినప్పుడు గుట్టల్లో నివాస యోగ్యులైన మూలవాసులు అనబడే ఆదివాసి ప్రజలను ముప్పేట దాడులు చేయడం అక్కడక్కడా జరుగుతుందన్నారు. అదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళపై అత్యాచారానికి పాల్పడిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసీలను బాధకు గురి చేసిందన్నారు. ఈ దుర్ఘటనపై అన్ని ఆదివాసీ సంఘాలు బగ్గున మండి పడ్డాయి. నేటి రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** అదిలాబాద్‌జిల్లా జైనూర్ మండలంలో ఆగస్టు 31న ఆదివాసీ మహిళా మైస్రమ్ నీలాభాయి పై అత్యాచార యత్నానానికి పాల్పడిన ముస్లీం షేక్ ముక్‌దమ్‌ను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో స్థానిక ఐటిడిఏ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోదెం బాబు మాట్లాడుతూ అత్యాచార ఘటనకు పాల్పడిన షేక్. ముగ్దమ్‌ను పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎస్ఐ తాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆలం కిషోర్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కుర్సం బాలకృష్ణ, ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు బడే సులోచన, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నబెల్లి గణేష్, ఆదివాసీ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్దన్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు వావిలాల స్వామి తదితరులు పాల్గొన్నారు.




## గీతిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి
ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్యా జంపన్న

**ఏటూర్‌నాగారం,సెప్టెంబర్21, ప్రభాతవార్త:** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన గీతిక కుటుంబాన్ని బీఆర్ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్యా జంపన్న శని వారం పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతిక కుటుంబానికి ఉండేందుకు ఇల్లు కూడా లేదని, దయనీయమైన స్థితిలో ఈ కుటుంబం ఉందని, మంత్రి సీతక్క స్పందించి తక్షణమే వారు ఉండేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, పాషా, సాగర్, మహేందర్, కిషోర్, రవి పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## అక్రమ కలప స్వాధీనం

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఓడవాడ కరకట్ట సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 టేకుదుంగలను ఫారెస్టు అధికారులు శనివారం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఫారెస్టు రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ తెలిపిన వివరాల ప్రకారం .... స్వాధీంన చేసుకున్న 12 టేకు కలప విలువ సుమారు రూ. 3 లక్షల విలువ ఉంటుందని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన కంకణాల దీపిక గత రెండు రోజుల క్రితం విష జ్వరంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఏటూర్‌నాగారం, బ్లడ్ డోనర్స్ సభ్యులు ఆ నిరుపేద కుటుంబానికి దాతల సహకారంతో రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం గీతిక తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్, పవణ్, మున్నా, రాజేందర్, వంశీ, అజహర్, హరికృష్ణ, యశ్వంత్, నవీన్, రాజు, లక్ష్మీ నారాయణ, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

కేంద్రాల బలగాల కూంబింగ్




**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** మావోయిస్టు 20వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో పోలీసులు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. అడవుల్లోని సరిహద్దు ప్రాంతాల్లో కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులు రంగంలోకి దిగి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ తాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వైద్య కళశాలలో మెరుగైన విద్యను అందించాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:

వైద్య కళాశాలలో మెరుగైన విద్యను అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని వైద్య కళశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈసందర్భంగా అటానమి, మ్యూజియం, మొదటి, రెండవ సంవత్సరం లెక్చరర్స్ గ్యాలరి, హెచ్ఆర్ రేమ్‌లను పరిశీలించి వైద్య కళశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వైద్య కళశాల ఉపాధ్యాయులు రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం రామప్ప కాలనీలో సింగరేణి అధికారులతో మాట్లాడి రెండు బ్లాకులను కేటాయించాలని, జిల్లా ఆసుపత్రి నుండి మెడికల్ కళశాలను ప్రయాణించడానికి రెండు బస్సులను ఏర్పాటు చేయాలని, మెడికల్ కళాశాల ఆవరణలో రెండు బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని, వైద్య కళశాలలో పొరుగుసేవల సిబ్బంది నియామకం కోసం అనుమతి ఇవ్వాలని కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సింగరేణి అధికారులతో మాట్లాడి 100మంది విద్యార్థులకు వసతి ఉండే విధంగా మూడు బ్లాకులను కేటాయిస్తామని తెలిపారు. రెండో సంవత్సరం విద్యార్థులకు విద్య భోధన కోసం సెకండ్ లెక్చరర్ హాల్ నిర్మాణానికి నిధులు కళశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య కళశాల అధ్యాపకులను ఆదేశించారు. అనంతరం నర్సింగ్ కళశాల ఏర్పాటు కోసం నూతనంగా నిర్మిస్తున్న ఆయుష్ భవనాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, మెడికల్ కళశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శశికాంత, డాక్టర్ వందన, డాక్టర్ రాజేషం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి సీతక్కను కలసిన చేతన ఫౌండేషన్ బృందం

బయ్యారం, సెప్టెంబర్21, ప్రభాతవార్త:



చేతన ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ వెనిగళ్ల రవికుమార్ శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధురి డెకరేటివ్ టైల్స్, చేతన ఫౌండేషన్ నాయకులు అనిల్‌కుమార్‌తో కలిసి మంత్రికి ఫౌండేసన్ సేవలను వివరించారు. నిరుపేదలకు, చదువుకునే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు సహకారం అందిస్తామని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినందున ఫౌండర్ రవికుమార్‌ను అభినందించినట్లు వారు తెలిపారు. ఫౌండేషన్ సహాయ సహకారాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. వారి వెంట చేతన ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులు

నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

వరంగల్‌లోని ఓల్డ్ సిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని మంచి ఆట నైపుణ్యాన్ని కనబరిచినందుకు ఈనెల 21 నుండి 23వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రెటరీ అశోక్ తెలిపారు. ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి మహమ్మద్ ఫహీం, 9వ తరగతికి చెందిన చందన పాల్గొనున్నట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపికై నర్సంపేట ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, కోచ్ ప్రశాంత్ కుమార్, పీఈటీలు రియాజ్, రాజేష్, పృథ్వీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# స్మశాన వాటికలో ముళ్ల చెట్ల తొలగింపు

వార్త కథనానికి స్పందన







చెన్నారావుపేట, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామంలోని స్మశాన వాటికలో ఉన్నటువంటి ముళ్ల చెట్లను తొలగించే పనులు శనివారం చేపట్టారు. స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలపై వార్త దినపత్రికలో ఇటీవలే వైకుంఠదామమా యమపాశమా అంటూ కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీంతో గ్రామపంచాయతీ స్పందించి ముళ్ల చెట్లు పిచ్చి మొక్కల తొలగింపు చర్యలు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ స్మశాన వాటిక వద్దకు వచ్చి వారి కోసం తగిన వసతులు కల్పిస్తామన్నారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా త్వరలో పరిష్కరిస్తామన్నారు.

# జడ్పీ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

## అభివృద్ధి పనులు వచ్చేనెల 15లోపు పూర్తిచేయాలి.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



జనగామ టౌన్, ప్రభాతవార్త :

పంచాయతీరాజ్‌శాఖ అభివృద్ధి పనులను అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. జడ్పీ అభివృద్ధి పనుల ప్రగతిని జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో సరిత ఆధ్వర్యంలో శనివారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తోకలిసి జడ్పీ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సమగ్రంగా సమీక్షించారు. 2022-23, 2023-24లో చేపట్టిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్, సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్‌ల కింద ఎంపీపీ జడ్పీపీ గ్రాంట్‌ల కింద మంజూరైన అభివృద్ధి పూర్తయిన పనుల పురోగతిపై సమీక్షించారు. గ్రామాల పరిపుష్టికోసం కేటాయించబడిన పదిహేనవ ఆర్థికసంఘం నిధులను ఉపయోగించి పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. మండలపరిషత్‌ల ద్వారా ఆర్థికసంఘం నిధులనుంచి 762పనులు మంజూరు కాగా, 507పూర్తయినట్లు, 167పనులు పెండింగ్‌లో ఉండగా 87పనులు వివిధ కారణాల వల్ల ప్రారంభించలేదన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర గ్రాంట్ల నుంచి 259పనులు చేపట్టగా 195నులు పూర్తి కాగా, 44పనులు కొనసాగుతున్నాయని, మరో 20పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జనగామ కార్యాలయం నుంచి ఎఫ్ఎఫ్‌సి నిధులలో 269పనులు చేపట్టగా 179పనులు పూర్తిగా 22పనులు నిర్మాణంలో ఉన్నాయని, 68పనులు మొదలు పెట్టాల్సి ఉందన్నారు. జడ్పీ నుంచి రాష్ట్ర నిధుల ద్వారా 136అభివృద్ధి పనులు చేపట్టగా 105పనులు పూర్తి కాగా 9పనులు నిర్మాణంలో ఉన్నాయని 22పనులు చేపట్టబడలేదన్నారు. ఇందులో భాగంగా నిర్మాణంలో ఉన్న పనులను అక్టోబరు 15నాటికి పూర్తిచేయాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలలో చేపట్టిన పనులకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాలకు కూడా వెంటనే చేపట్టాలన్నారు. రోడ్లు, తాగునీరు, పైపులైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఫుట్‌పాత్, సోలార్‌లైట్స్, కాంపౌండ్‌వాల్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 12మండలాల వారీగా సంబంధించిన అధికారులతో 2022-23, 2023-24లో కేటాయించిన నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు దశల వారీగా సమీక్షించారు. వందశాతం పనులు పూర్తిచేసిన నాలుగు మండలాలను బెస్ట్ మండలాలుగా ఎంపిక చేస్తామన్నారు. జఫర్‌గడ్, చిల్పూరు, బచ్చన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్, దేవరుప్పుల మండలాల్లో అత్యధికంగా పెండింగ్ ఉందని, జాప్యం తగదన్నారు. చిల్పూరు, రఘునాథపల్లి మండలాల్లో కేజీబీవీ పాఠశాలల పనులు పూర్తి చేయాలన్నారు. పనులు త్వరితగతిన చేపడితే అధికారులపై ఒత్తిడి తగ్గుతుందని, సమస్యలు కూడా ఉత్పన్నం కావన్నారు. అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27,28న మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

రఘునాథపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

ఈనెల 27,28తేదీలలో అండర్ 14,17సంవత్సరంలోని మండలంలో చదువుతున్న అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మండలస్థాయి కబడ్డీ వాలీబాల్, ఖోఖో క్రీడోత్సవాలను వెల్ది, మోడల్‌స్కూల్‌లో నిర్వహించ నున్నట్లు మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలకేంద్రంలోగల ఎమ్మార్సీ భవనంలో మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్థాయి వివిధ క్రీడా పోటీల ఎంపికకు అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనేలా యాజమాన్యాలు చొరవ చూపాలని ఆయన కోరారు. సమావేశంలో పీఈటీలు మచ్చ రాజేందర్, మారపాక రాజయ్య, నీలం కుమార్, ఎండి.ఖుద్దుస్, జి.సోమన్న, చైతన్య, తిరుమల్, చందర్, మంజుల పాల్గొన్నారు.






# విశేష్ సంపర్క్ అభియాన్

### బిజెపిలో భారీగా చేరికలు, సభ్యత్వ నమోదు

### ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయక మంత్రి హాజరు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎ.కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మతస్య కార, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ హాజరయ్యారు. నగరంలోని యువతతో కలిసి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా యువత భారీగా బిజెపిలో చేరారు. అనంతరం ఆయన సభ్యత్వ నమోదు గురించి మాట్లాడుతూ తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి 17 లక్షల పైగా ఓట్లు రాగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 36 లక్షలకు పైగా ఓట్లు వచ్చాయి. కావున తెలంగాణలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని, కావున ప్రతి ఒక్కరూ బూత్‌స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి బిజపి సభ్యత్వ నమోదు చేసి రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా అందరూ కృషి చేయాలని కోరారు.

కొత్తవారిని సభ్యులుగా చేర్చుకుని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం గర్వకారణమన్న భావన అందరిలో కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా గందెనవీన్ కేంద్ర సహాయ మంత్రికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు రాష్ట్ర సహ ప్రముఖ్ మాజీ శాసన సభ్యులు ధర్మారావు, వరంగల్ జిల్లా సభ్యత్వ ఇన్‌ఛార్జి పాపారావు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్, విశేష్ సంపర్క్ అభియాన్ ప్రముఖ్ రత్నం సతీష్, సంయుక్త మెర్చాల సభ్యత్వ ప్రముఖ్ వన్నాల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు గందెనవీన్, ఎరుకల రఘునాధ రెడ్డి కనుకుంట్ల రంజిత్ పాల్గొన్నారు.





# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### మిల్స్ కాలనీ ఠాణా పరిధిలో అవగాహన కార్యక్రమం.. పోలీసు ఇన్స్‌పెక్టర్ పి.మల్లయ్య



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

యువత రాబోయే రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వరంగల్ మిల్స్ కాలనీ ఠాణా ఇన్స్‌పెక్టర్ పి.మల్లయ్య యువతకు సూచించారు.. ఈ సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ ఠాణా ప రిధిలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినా నేరమవుతుందని కావున ఇలాంటి చర్యలకు పాల్పడే వారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా మత్తు పదార్థాల నిర్మూలనకఉ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐలు సురేష్, ఎఎస్ఐలు పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరి మృతి

**ఐనవోలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగించిన ఓ యువకుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాజు(26)తన కుటుంబం గత కొన్నెళ్ల క్రితం నెకొ ్డండ నుండి వచ్చి ఇక్కడే నివసిస్తున్నట్లు తెలిపారు.మృతుడు కూలీ పని చేసిమద్యం సేవించేవాడు అదే గ్రామానికి చెందిన ఓ ముస్లం వ్యక్తి వద్ద గొర్రెల కాపరిగా పని చేస్తున్నట్లు తెలిపారు.రోజు మాదిరిగా మూడు క్రితం గొర్రెలను మేతకు తీసుకెళ్లి వచ్చిన అనంతరం గొర్రెల కొట్టంకు సమీపంలో ఆయన మద్యం సేవించడంతో గొంతు ఆరిపోయి మృతి చెందాడు.ఈ క్రమంలో చుట్టపక్కల వారికి దుర్వాసన వస్తుండడంతో చూసి పోలీసులకు సమాచారం అందించిన వెంటనే ఘటన స్దలానికి చేరుకుని శవపంచనామ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.మృతుడి తండ్రి పిట్టల స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. 21=2





# నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానిపై కేసు నమోదు

**ఐనవోలు, ప్రభాతవార్త**

నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని యాగుకొండ్లె రవి మోహన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పున్నేలు గ్రామ శివారులోని నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని యాగుకొండ్లె రవి 2022-23 రబీ సంవత్సరంకుగాను 4,298.200 టన్నుల వరి ధాన్యం కేటాయింపు చేయగా 2,922.776 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి పంపాల్సి ఉంది.అందులో 1345.535 టన్నుల బియ్యాన్ని మాత్రమే 15.05.2024లోపు ప్రభుత్వానికి పంపినట్లు ఎస్సై తెలిపారు.కాగా మిగత 1577.246 టన్నుల బియ్యాన్ని గడువు తేదీలోపు డెలివరీ చేయకపోగ మొత్తం 57,987 బస్తాల నిల్వ ఉండాలి కానీ7224 వరి బస్తాలు మాత్రమే ఉండి మిగత 50,763 బస్తాలను ప్రైవేట్ మార్కెట్లో విక్రయించుకున్నట్లు తెలిపారు.వి క్రయించుకున్న వరి బస్తాల విలువ రూ.7,12,40,546లు ఉన్నట్లు తెలిపారు.ఈ మేరకు సదరు వ్యక్తిపై తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన ఫిరా ్యదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై తెలిపారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వేడుక

**కొత్తగూడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వేక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మండల కేంద్రంలోని రాజన్ బాబు ఇంటి వద్ద పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజంబాబు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ వర్ధంతిని బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గుల్లేపల్లి శ్రీనివాస్, కోశాధికారి దేవులపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు మేరుగు శీను, సామల నాగరాజు, తుమ్మ చంద్రశేఖర్, అడ్డగట్ల నరేందర్, దేవులపల్లి రాజేశ్వర్ అదేవిధంగా మండల పద్మశాలి సంఘం మహిళా సంఘం నాయకులు కుసుమ రాజేశ్వరి, స్రవంతి, మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు వెల్దండ వేణు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు సన్మానం

### జిల్లా జిటిఏ అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాశ్‌గౌడ్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**



జిటిఏ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాశ్ గౌడ్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు అలాగే ఇటీవల లెఫ్ట్ ఓవర్ వెకేన్సీలో పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిటిఏ రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం రవి, అసోసియేషన్ అధ్యక్షుడు బిల్లా కోటేశ్వరరావు, వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు బుచ్చిరెడ్డి, హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి, మండల బాధ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ను విశ్వగురు చేయగల ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ

### సేవాహి పక్వాడలో బిజెవైఎం రక్తదాన శిబిరం



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

విశ్వగురువు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవాహి పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం బిజెపి వరంగల్ జిల్లా కార్యాలయంలో బిజెవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగోల్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్‌తో కలిసి రాష్ట్ర నాయకులు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెవైఎం యువత పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశానికి యువత వెన్నుముకగా ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు రాపాక ప్రశాంత్, వినయ్, సూరజ్ గౌడ్, కార్తీక్ గౌడ్, భరత్, నాగేశ్వరరావు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల పరామర్శ,బియ్యం అందజేత

**నడికూడ, ప్రభాతవార్త:**

పరకాల మండల వెల్లంపల్లి గ్రామంలో ఇటీవల తాళ్ల మురళి తండ్రి తాళ్ల సాంబయ్య మృతి చెందగా మురళిని చిన్ననాటి స్నేహితులు శనివారం పరామర్శించారు.సాంబయ్య మృతి పట్ల వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తమ వంతు సాయంగా 50 కిలోల బియ్యం మురళికి అందజేయడం జరిగింది.సాయం అందజేసిన వారిలో బొమ్మ అశోక్,గాజ క్రిష్టంరాజు,నేతాని విజేందర్,అబ్బాడి రాజు,అనిశెట్టి రంజిత్,అబ్బాడి తిరుపతి,మహ్మద్ సైఫోద్దీన్ ఉన్నారు.

# బూత్‌ల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలి

**-కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతీ బీజేపీ కార్యకర్త ప్రతీ గ్రామంలో బూత్‌ల వారీగా మీకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కేంద్ర మత్స్యకా, పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ తెలిపారు. జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామపరిధిలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా సభ్యత్వ నమోదు అభియాన్ జిల్లా స్థాయి కార్యశాల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ దేశంలో ఎక్కువ సభ్యత్వం గల పార్టీ



అని, చాలా సంవత్సరాల నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తుంది కానీ ఈసారి కొత్తగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దేశంలో బీజేపీకి, నరేంద్రమోడీకి తిరుగు లేదని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతీ ఒక్కకార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రతీగ్రామంలో బూత్‌ల వారీగా మీకునిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. బీజేపీ పార్టీలో ప్రతీ కార్యకర్తకు సమయం వచ్చినప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం నెల్లుట్ల గ్రామ వెంచర్‌లో గల అమృతరెడ్డి నివాసంలోవారి కుటుంబ సభ్యులతో పార్టీ సభ్యత్వనమోదు చేయించారు. సమావేశంలో బీజేపీరాష్ట్ర నాయకులు మార్తినేని ధర్మారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కేవీఎల్‌ఎన్. రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, బీజేపీ దాని అనుబంధ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మూడు ధర్మ సస్పెండ్

*రఘునాథపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



గత రెండుమూడు సంవత్సరాలుగా పీఏసీఎస్ కంచనపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లకొనుగోలులో కేంద్రంలో తూకంలో మోసాలకు పాల్పడిన వైస్‌చైర్మన్ మూడు ధర్మను సస్పెండ్‌చేస్తూ డీసీఓ రాజేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. శనివారం ఉత్తర్వుల్లో తెలిపిన వివరాల ప్రకారం... పీఏసీఎస్ కంచనపల్లి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో భాగంగా మండలంలోని కుసుంబాయి తండాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వద్దనుంచి ధాన్య 41కేజీలకు బదులుగా 43నుంచి 45కేజీల వరకు తూకంలో మోసం చేస్తూ లక్షల టన్నుల్లో కొనుగోలు చేసి రైతులను మోసం చేసిన పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మూడు ధర్మపై గతంలో రైతులు పిర్యాదులు చేశారు. గతంలో దీనిపై పత్రికల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లకొనుగోలు కేంద్రంలో తూకంలో భారీ అవినీతి జరిగినట్లు వార్తకథనాలు వెలువడ్డ విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో దీనిపై విచారణ చేపట్టిన డీసీఓ రాజేందర్‌రెడ్డి వైస్‌చైర్మన్ మూడు ధర్మను విచారించి భారీ మొత్తంలో అవినీతి జరిగినట్లు స్పష్టం కావడంతో జిల్లా సహకార సంస్థ అధికారి రాజేందర్‌రెడ్డి వైస్‌చైర్మన్ మూడుధర్మను సస్పెండ్ చేస్తూ ఈనెల 20న ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఇప్పటికే పీఏసీఎస్ కంచనపల్లి సీఈవో, చైర్మన్, వైస్‌చైర్మన్ ముగ్గురు సస్పెండ్ కావడంతో మండలంలో ఈవిషయం చర్చనీయాంశంగా మారింది.

## చీటకోడూరు కెనాల్ గండి

**- వృధాగా పోతున్న నీరు.. పట్టించుకోని అధికారులు**

*రఘునాథపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



కెనాల్ తెగిపోవడంతో నీరు వృధాగా పోతున్న సంఘటన రఘునాథపల్లి మండలం మంగలిబండతండా సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. మండలంలోని అశ్వరావుపల్లి రిజార్వాయర్ నుంచి చీటకోడూరుకు వెళ్లే కెనాల్ ఇటీవల కురిసిన వర్షం కారణంగా తెగిపోయింది. దీంతో నీరు వృధాగా పోవడంతోపాటు రైతుల పంటపొలాల్లోకి నీరు వచ్చి చేరి పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కెనాల్ తెగి రోజులు గడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువల పర్యవేక్షణ లేకపోవడంతో కెనాల్ కట్టకు తుమ్మచెట్లు మొలిచి చీమలు పుట్టలు పెట్టడం వల్ల కెనాల్ తెగిపోయిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కెనాల్‌కు మరమ్మతులు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని గ్రామ మాజీ సర్పంచ్ కొంకిస్ పద్మ ప్రకాష్‌రెడ్డి కోరుతున్నారు.

## సిద్దేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.4.32లక్షలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వర దేవస్థానం హుండీ ఆదాయం రూ.4లక్షల 32వేల 198 వచ్చినట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. హుండీల పర్యవేక్షణ అధికారి ఎం.వెంకటలక్ష్మి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ అర్చకులు, సిబ్బంది, శ్రీలక్ష్మీ, వెంకటేశ్వర సేవాసమితి హుండీ లెక్కింపులో పాల్గొన్నట్లు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించబడునని రఘునాథపల్లి మండల తహసీల్దార్ మోసిన్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. మండల ప్రజలు, రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని దరఖాస్తు రూపంలో అందించి సమస్యలను పరిష్కరించుకోగలరని తెలిపారు.

## షరతులు లేకుండా పంట రుణాలు మాఫీచేయాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ప్రధాన గ్యారంటీ అయిన రైతు రుణాల మాఫీ ఎలాంటి షరతులు లేకుండా రుణం పొందిన ప్రతీ రైతుకు రెండులక్షల రుణమాఫ చేసి తిరిగి కొత్తరుణాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలో సీపీఎం 13వ శాఖ మహాసభ బడెంగల బాలరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా మోకు కనకారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మహాసభల సూచికగా పార్టీపతాకాన్ని కనకారెడ్డి ఆవిష్కరించి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మహాసభలో నూతన గ్రామ శాఖ మహిళ కార్యదర్శిగా మన్నె లక్ష్మి, కల్పన, మరో శాఖ కార్యదర్శిగా బడెంగల బలరాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్, మిన్నలాపురం ఎల్లయ్య, బండకింది బాల్‌నారాయణ, తాడూరి వెంకటవ్వ, తాడెంరాములు, పొన్నాల రాజవ్వ, నర్సింహులు, బాలరాజు, పాపవ్వ, కనకయ్య, రమ, పోషయ్య, రాంచంద్రయ్య, రుక్కవ్వ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి పరామర్శ

*తరిగొప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన తల్లి కూతుళ్లు శారద (32), స్పందన (14) సిద్దిపేట జిల్లా బెజ్జంకి లో శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. నాలుగేళ్ల క్రితం బతుకు దెరువుకోసం బెజ్జంకి వెళ్లిన వారు భార్యాభర్తలు కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తితో శుక్రవారం బెజ్జంకిలో తల్లి కూతురు బావిలోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మృతురాలుకు కుమారుడు, భర్త ఉన్నారు. శనివారం దహనసంస్కారాల నిమిత్తం సొంత గ్రామమైన తరిగొప్పుల మండలకేంద్రానికి ఇరువురి మృతదేహాలను తీసుకరాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, పార్టీ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలోగోరంతల వీరన్న, పండుగ కనకయ్య, ఎండి. యాకూబ్, తలకొక్కుల రవి, కత్తుల కొమురయ్య, మంద చంద్రయ్య, దామెర లూకా పాల్గొన్నారు.



## గాంధీభవన్‌కు తరలిన జనగామ జిల్లా నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



గాంధీ భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి జనగామ జిల్లా నాయకులు శనివారం తరలివెళ్లారు. ఈసందర్భంగా జనగామ రాజకీయాల గురించి జనగామకు చెందిన ముఖ్యనాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చరాజ్ఞ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌ను కలిసి చర్చించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సెక్రటరీ కంచరాములు, మాజీ మార్కెట్ చైర్మన్‌లు సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కరుణాకర్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీ సుంకర శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు జాయ మల్లేశ్, చింతకింది మల్లేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి శేఖర్, మండల మాజీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, సలేంద్ర శ్రీనివాస్‌యాదవ్, తోటపల్లి రాజారెడ్డి, గుజ్జల మధు, బైరగోని చంద్రం, బాల్నె నరేష్‌గౌడ్, యాసారపు పరుశరాములు, మునిగె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు పోషకాహారం అందించాలి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోనికమ్యునిటీ హాల్‌లో పిల్లలకొరకు శనివారం ర్పఆథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ కమలహాసన్ చేత హెల్త్‌క్యాంప్ ఏర్పాటు చేసి పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రానికి వచ్చిన తల్లులకు పిలల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో హెల్త్‌కమ్యునిటీ ఆఫీసర్‌రామ్‌కిషన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, నజీమా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే దొంతి

**-8లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండగా నిలిచారు. 16చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది నాగరాజు దాడిలో తల్లిదండ్రులు బాణోతు శ్రీను సుగుణలను కోల్పోయిన పిల్లలు దీపిక మదన్‌లకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అండగా నిలిచారు. ఆనాటి ప్రేమోన్మాది హత్యలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను పరామర్శించినప్పుడు ఇచ్చిన హామీ మేరకు సీఎం నిధి నుండి 8లక్షల రూపాయలను చెక్కు రూపంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సర్వం కోల్పోయిన పిల్లలకు అందించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు మరియు వారి రక్షణకు ప్రభుత్వం బాధ్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు. పిల్లలకు భవిష్యత్తులో పై చదువుల నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అనంతరం పిల్లలు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ఏసీపీ కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మాజీ ఎంపిటిసి జిల్లా మహిళా కార్యదర్శి రమాబాయి మైబూసింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, నాయకులు లాల్ సింగ్, దస్సింగ్ నాయక్, సూఖ్య శంకర్ కిషన్ మాణిక్యాం, తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా రావులు, వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# ప్రపంచ శాంతి మనకు ఆదర్శం కావాలి

**-పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్**

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*




ఆధునిక సమాజంలో వ్యక్తుల మధ్య, దేశాల మధ్య విపరీతమైన యుద్ధాలు జరుగుతున్నాయని ఈ యుద్ధాల వల్ల ప్రపంచ దేశాల అభివృద్ధి కుంటుపడుతుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రపసాద్ అన్నారు. లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మన విద్య, మన విజ్ఞానం ప్రపంచ శాంతికి తోడ్పాడాలే కాని ప్రపంచ విధ్వంసానికి తోడ్పడకూడదని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. భారతదేశ విధానాలు ముఖ్యంగా బుద్ధుడు, గాంధీ లాంటి గొప్ప వ్యక్తులు చూపిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరం తప్పక అనుసరించి ప్రపంచ శాంతికి తోడ్పడాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు వల్ల ప్రజాజీవితం అస్తవ్యస్తంగా మారిపోయిందని వాటి ఫలితంగా ప్రజల్లో నిరాశా నిస్పృహలు చోటుచేసుకున్నాయని అన్నారు. అందుకే మనమందరం విశాల భావాలను అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరం ప్రపంచ శాంతికి, తోడ్పడాలని పేర్కొన్నారు. విద్యార్థులు చార్టులపై ప్రపంచ శాంతి నినాదాలు రాసి ప్రదర్శించారు. ఈ సమావేశంలో ఎండి రియాజుద్దీన్, రాజేష్, రామమూర్తి, క్రాంతి కుమార్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై అవగాహన సదస్సు

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు టాస్క్ ప్రోగ్రాంలో నమోదు చేసుకొని నేటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఎంప్లాయబిలిటీ స్కిల్స్‌ను పెంచుకోవాలని కోరారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గలంటే తమ స్కిల్స్‌ను పెంచుకోనే ఆవశ్యాకత ఎంతైన ఉన్నదని ఇందుకు టాస్క్‌లో తప్పక నమోదు చేసుకోవాలని కోరారు. టాస్క్ కన్వీనర్ ఎంఎంకె రహీముద్దీన్ టాస్క్ నమోదుకు సంబంధించిన వివరాలను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. బైరి సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ డా. కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. కమలాకర్, మరియు స్టాఫ్ సెక్రెటరీ డా. ఎం సోమయ్య, అధ్యాపకులు డా. రాంబాబు, డా. భద్రు భూక్య, రాజీరు, ఎస్. రజిత, రుద్రాణి, సంధ్య, గాయత్రి, గణేష్, పూర్ణచందర్, వీరన్న, నిజాము, రమేష్, గ్లోరి, మాధవి, అనిత, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దుగ్గొండి ఎస్ఐ తహసీల్దార్‌ను కలిసిన జాతీయ మానవ హక్కుల కమిటీ

*దుగ్గొండి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



దుగ్గొండి మండలం ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపిడివో డా. అరుందతిలను జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో కలిసి శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు మేరుగు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ముచ్చెర్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మాల దిలీప్, మండల అధికార ప్రతినిధి వేముల రాంచందర్, సంయుక్త కార్యదర్శి బొడిగె మోహన్, సహాయ కార్యదర్శి పేరబోయిన సురేష్, మంద రమేష్, మోర్తాల అఖిల్ ఉన్నారు.

# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి మాజీ వార్డు సభ్యుడు ఫిర్యాదు చేసిన సంఘటన మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మాజీ వార్డు సభ్యుడు మామిండ్ల ఐలయ్య కథనం ప్రకారం లెంకాలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మించుటకు 1996వ సంవత్సరంలో అప్పటి సర్పంచ్ వార్డు సభ్యుడు ఏకాభిప్రాయ తీర్మాణం చేసి గ్రామానికి చెందిన గుర్రపు మల్లయ్య, పొనుగోటి సాంబయ్యలకు సంబందించిన మూడు గుంటల భూమిని కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో ముందుగా భయాన ఇవ్వడంతో పాటు తదనంతరం కొన్నాళ్లకు పూర్తిగా డబ్బులు చెల్లించి గ్రామపంచాయతీ కార్యాయల స్థలంగా రికార్డులలోకి ఎక్కించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఎంబి నెంబర్ 275/96, 275/96టీలో ఉన్నటువంటి ఈ భూమిని ఇటీవల గ్రామానికి చెందిన పొనుగోటి రమణాచారి ఇతరులకు ఈ భూమిని విక్రయించాడు. ఇది గమణించిన గ్రామస్తులు అవాక్కయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక మాజీ వార్డు సభ్యులు మామిండ్ల ఐలయ్య స్థానిక పంచాయతీ అధికారికి వినతిపత్రంతో కూడిన ఫిర్యాదును చేశాడు. అక్రమంగా భూమిని విక్రయించిన వ్యక్తితో పాటు కొనుగోలు చేసిన వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ ఉన్నతాధికారులను కోరారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయాలను తొలగించాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయాలను తొలగించి పట్టణంలోని అన్ని ప్రాంతాలను నీటి సరఫరాను కొనసాగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జోనా సమక్షంలో వాటర్ సప్లై పనితీరు గురించి సమీక్ష మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ రాజేష్, మున్సిపల్ ఏఈ, మిషన్ భగీరథ వాటర్ సప్లై ఇంచార్జి లింగుస్వామిలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ లీకేజీలు, పట్టణంలోని మెయిన్ పైప్‌లైన్ నుంచి వాటర్ అన్ని ప్రాంతాలకు సప్లై కాకపోవడం, అన్ని ప్రాంతాలకు మిషన్ భగీరథ వాటర్ అందించాలని ప్రజలకు నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వంశీ, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ కే. రాజేష్, మున్సిపల్ ఏఈ సంపత్, మిషన్ భగీరథ గ్రిడ్ ఇంచార్జి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు, వాటర్ సప్లై లైన్మెన్లు, వాటర్ సప్లై లీకేజీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపైన మొక్కజొన్నలు పోయవద్దు

**-ప్రమాదాలకు కారణం కావద్దు**

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



రైతులు ప్రధాన రహదారులపై సీసీ రోడ్లపైన ఎలాంటి ధాన్యం ఆరపోసి ప్రజల ను ఇబ్బందులకు గురిచేసి ప్రమాదాలకు కారణం కావద్దని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను మొక్కజొన్నలు, పెసర్లు, కందులు, వరి ధాన్యం, అన్ని రకాలైన పంటలను ప్రజల వాహనాలు ప్రయాణించే రోడ్లపై పోసి వాహనదారులకు, పాదాచారులకు ప్రాణాలు పోయే విధంగా రోడ్డు ప్రమాదాలు జరిగేలా వ్యవహరిస్తున్నారని, రోడ్లపై దాన్యం ఆరబోయడం వలనే ప్రమాదాలు సంబవిస్తున్నట్లు ఆయన అన్నారు. దాని వల్ల చాలా మంది ఇప్పటి వరకు రోడ్ల మీద, ధాన్యం వేయడం వలన ప్రాణాలు పోయిన రోజులు చాలా ఉన్నాయి. ఒక ప్రాణం పోతే, వారి కుటుంబం రోడ్డుపైన పడుతుందన్నారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ రోడ్లు, సీసీ రోడ్ల మీదగాని, డాంబర్ రోడ్ల మీద గాని ధాన్యం పోసినట్లయితే ధాన్యం పోసిన రైతుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొత్తగా వచ్చిన చట్టాలకు చాలా జరిమానాలు లేదా, వాటికి తగ్గ శిక్షలు ఉన్నాయని అన్నారు. రైతులు అందరు గమణించి రోడ్లమీద ధాన్యాలు ఆరబోసిన ప్రజల ప్రాణాలతోనే చలగాటం ఆడకూడదని ఎక్కడైన రోడ్లమీద ధాన్యం పోసినట్లు కనిపిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# పోషణ మాసం కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పోషణ మాసం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో సిడిపిఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, హెల్త్ సబ్‌సెంటర్‌ల వైద్యులు, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ అధికారులతో పోషణ మాస కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలలో పౌష్టికాహార లోపం తలెత్తకుండా ఉండేందుకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1నుండి 30వ తేదీ వరకు పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో అమలు చేయాలని సరైన పౌష్టికాహారం అందించినప్పుడు రోగ నిరోదక శక్తి పెరుగుతుందని వ్యాధుల భారిన పడకుండా ఉంటారని తెలిపారు. గ్రామాలలో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో ప్రతి ఇల్లును పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని తెలిపారు. వయసుకు తగ్గ బరువు ఎత్తు కొలతను నిర్వహించి పౌష్టికాహార లోపాలు ఉంటే నాణ్యమైన పౌష్టికాహారంను అందించాలని తెలిపారు. సరైన బరువు లేకపోవడం, రక్తహీనత, ఇతర వైద్యపరమైన సమస్య ఎదుర్కొంటున్న పిల్లలను, గర్భిణీ స్త్రీలను బాలింతలను, ఆయా మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స అందించాలన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులను, గర్భిణీలను, బాలింతల సంబంధించిన నివేదికను అందించాలని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, పాఠశ్యాలలో రక్తహీనత, వైద్య పరమైన సమస్యలున్న విద్యార్థులను గుర్తించి వైద్యులకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు సరైన సమయంలో టీకాలు వేయాలని ఐరన్, పోలిక్ యాసిడ్, పౌష్టికాహారం లోపాల వల్ల తలెత్తే సమస్యల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్సిపి ఆర్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ..జిల్లాలో పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి మెరుగైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బాధ్యతయుతంగా వ్యవహరించి వాస్తవ నివేదికలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్యా, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిడిపిఓలు, సబ్ సెంటర్‌ల వైద్యులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**వికలాంగుల విద్యార్థులకు పండ్లు పంపిణీ**

*భూపాలపల్లి, సెప్టెంబర్21, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో శనివారం అద్యక్షులు గోనే భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆద్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. పట్టణంలోని హెచ్ఆర్ఆర్డీఎస్ చెవిటి మూగ విద్యార్థుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసిన అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వికలాంగులకు చెందిన విద్యార్థులకు పండ్లు, పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1952లో బాపూజీ రూపొందించిన సహకార సంఘాలు దేశంలోనే కావటం విశేషం అని చేనేత ఉత్పత్తుల క్రయవిక్రయాల కోసం హైకోర్టును ఏర్పాటు చేసి ఇతర వృత్తుల వారిని కూడా సహకార సంఘంలో తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించినట్లు తెలియచేశారు. 2010లో స్వగ్రామంలో లక్ష్మణ్ సేవా సదన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. తొలి, మలి విడత తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేసిన వారిలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని కొనియాడారు. 96 సంవత్సరాల వయస్సులో కూడా తెలంగాణ కోసం పోరాటం చేపట్టి డిల్లీ నాయకులకు ఆకాంక్షను తెలియపరచారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగవతం బిక్షపతి, తౌటం బిక్షపతి, కుసుమ కృష్ణమోహన్, కుసుమ సుధాకర్, దాసరి సుదర్శన్, అడ్డగట్ల శ్రీధర్, సామల శ్రీనివాస్, షేర్ కుమారస్వామి, జల్ది రమేష్, శేఖర్‌నానీ, తౌటం అశోక్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**-టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా**

**అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు టియుడబ్ల్యుజే(ఐజేయు) సభ్యత్వాన్ని తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఉదయం 10గంటల నుండి అందుబాటులో ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అన్ని మండలాల్లో మండలానికి ఒక ఇంచార్జ్‌ని నియమించి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. జర్నలిస్టులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాలను ఇప్పించడం కోసం టియుడబ్ల్యుజే(ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి రామ్ నారాయణలు ఎంతో కృషి చేసి తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే.శ్రీనివాస రెడ్డి ద్వారా జర్నలిస్ట్‌లకు అతి త్వరలో హైదరాబాద్‌లో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా తీపి వార్తని అందించబోతున్నారని తెలిపారు. అంతేకాకుండా జర్నలిస్టులకు అక్రిడేషన్‌తో పాటు పని చేసే హెల్త్‌కార్డులను ఇవ్వబోతున్నారని తెలిపారు. దిగజారిన మీడియా విలువలను కాఆపడటం కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసి, జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం టియుడబ్ల్యుజే(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గంతో పాటు మీడియా అకాడమీ ఛైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కావున అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు హాజరుకావాలని, నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతూ జర్నలిజానికి పూర్వవైభవం తీసుకురాబోతున్న టియూడబ్ల్యుజే(ఐజేయు)లో జిల్లాలో పని చేస్తున్న ఎక్కువ మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకొని యూనియన్ అభివృద్ధికి సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్‌లు కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, టెమ్జూ అధ్యక్షులు సాంభయ్యా, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# స్కిల్ నేర్చుకోండి భవిష్యత్తును మార్చుకోండి

**-భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్**

**-ఇంఫాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా స్కిల్స్‌నేర్చుకోవాలని భవిష్యత్తును మార్చుకోవాలని ఇంఫాక్ట్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఉద్దేశించి భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శని, ఆదివారాలు రెండు రోజుల పాటు ఇంఫాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి ఏరియా ఇంచార్జ్ పెద్ది పృధ్వీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంఫాక్ట్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నిన్ను నువ్వు నమ్ముకో నీజీవితం మారుతుంది, ఇతరుల మాటలు, ఆపోహలు నమ్మకు అనే మాటను తన జీవితంలో తన స్నేహితుని ద్వారా విని మోటివేట్ అయి ఈరోజు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సిఐ స్థాయిలో ఉన్నానని సగర్వంగా తెలిపారు. ఇంఫాక్ట్ సేవలందిపుచ్చుకొని యువత, నిరుద్యోగులు జీవితాలను ఉన్నతంగా మలుచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు పెద్ది పృధ్వీ మాట్లాడుతూ..ప్రపంచంలో ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించే ఏకైక సంస్థ ఇంఫాక్ట్ ఫౌండేషన్ మాత్రమేనని, ప్రతి ఒక్కరు తమ మాటల ద్వారా ఇతరులను మోటివేట్ చేసే గొప్ప నైపుణ్య దానం ఇంఫాక్ట్ ఫౌండేషన్ చేస్తుందని వివరించారు. నైపుణ్యాలు మెరుగుపర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ తాము ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదుగుతారని, అది ఎంతోమంది ఈశిక్షణ పొందిన అనంతరం తమ జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందని వివరించారు. తదుపరి జరుగబోయే శిక్షణ శిభిరానికి తమ పేర్లను 9396782088నెంబర్‌కు ఫోన్ చేసి రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## కేటికే ఓసీపీ 02లో స్వీట్లు పంపిణీ

*భూపాలపల్లి, సెప్టెంబర్21, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు లాభాల నుండి 33 శాతం వాటాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందున ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 గని వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేలను లాభాల వాటా కింద అందజేయాలని నిర్ణయించటం పట్ల హర్షం ప్రకటించారు. అంతే కాకుండా వరద బాధితుల కోసం 10 కోట్లను కార్మికుల వేతనం నుండి కోత విధించి అందజేయటం జరిగిందని వెల్లడించారు. అదే విధంగా సింగరేణి కార్మికులకు గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల నుండి 33 శాతంను కార్మికులకు చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం జరిగిందని అన్నారు. లాభాల వాటాను ప్రకటించిన సీఎం, ఇతర మంత్రులతో పాటు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదుకర్‌రెడ్డి, హుస్సేన్, పి కృష్ణ, ఏబాసి ఆగయ్య, భరత్‌కుమార్, వసంత్‌రావు, కొమురవెల్లి రాజయ్య, వీరన్న, నారాయణ, కోమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్**

*మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*




వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాధికారి రాజేశ్వర్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని కెజిబివి పాఠశాలలో జరిగిన పేరెంట్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతే వెంటనే ఆరోగ్య అధికారి సమాచారం అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. పిల్లలపై నిఘా ఉంచాలని వారి కదలికలను గమనించాలన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంవో చంద్రశేఖర్, ఉపాద్యాయరాళ్లు పాల్గొన్నారు.

## నా భర్తతో ప్రాణహాని ఉంది

**-ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న మహిళ**

**-తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐకి ఎమ్మెల్యే ఆదేశం**

*బయ్యారం, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం బయ్యారంలో ఆకస్మికంగా పర్యటించారు. రైతు సహకార సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన బయ్య మౌనిక తన భర్తతో తనకు ప్రాణహాని ఉందని పట్టించుకోకుండా తిరుగుతుండడంతో భర్త నుండి వేరుగా ఉంటూ పిల్లలను పోషించుకుంటున్నానని అయినా భర్త నుండి వేదింపులు తప్పడం లేదని అతని పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు మొరపెట్టుకుంది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సదరు మహిళ భర్తపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండలంలో రుణమాఫీ అయిన రైతులు గతంలో ఆర్ఓఎఫ్ఆర్ పహానిపై రుణంపొంది మాఫికాని రైతుల విషయంలో వారి సాగుభూములకు ధరణి పట్టా, ఆర్ఓఆర్ పాస్‌బుక్‌లు రాకపోవడంతో బ్యాంక్‌లో రుణం మాఫి కాక కొత్త రుణం అందడం లేదని కస్తూరి నగరం మహిళా రైతు ఎమ్మెల్యే ఎదుట తన గోడు వెళ్లబోసుకుంది. ఇట్టి విషయం పై క్యాబినెట్‌లో ప్రస్తావించి బయ్యారం మండల రైతులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. తులారం కాలువకు గండ్లు పడ్డాయని వాటిని పునరుద్ధరణ చేసి సాగునీరు అందించాలని గౌరారం, వినోభనగర్ రైతులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సిఐ రవికుమార్, కంబాల ముసలయ్య, వెంకటపతి, నర్సయ్య, రాకేష్, కృష్ణ, పోడు రైతులు పాల్గొన్నారు.

## ఇన్‌స్ట్రాగ్రామం ద్వారా 21లక్షల సాయం

**-రఘును సన్మానించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*

సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని దీని ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. ఇటీవల నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన మహిళ అకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పిల్లలు అనాధలు కావడంతో స్పందించిన కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్‌స్ట్రాగ్రామ్‌లో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు. దీంతో పెద్దఎత్తున దాతలు స్పందించి రూ.21లక్షలు విరాళాలు బాధితులకు అందాయి. దీంతో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ రఘును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్సై సతీష్, వినోద్ తదితరులు ఉన్నారు.



## రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి మృతి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*



హైద్రాబాద్ మున్సిపల్ టౌన్ విభాగం రిటైర్డ్ ఉద్యోగి, తెలంగాణ మెరు సంఘం నాయకులు గూడూరు ప్రభంజనం శనివారం మృతిచెందినట్లు తెలంగాణ మున్సిపల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రతినిధి సింగు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానన్నారు. గూడూరు ప్రభంజనం నిజాయితికి మారుపేరుగా విది నిర్వహణలో అంకితబావంతో పనిచేసే వారన్నారు. సంఘం అభివృద్ధికి ఎంతో కృషిచేశారని అలాంటి వ్యక్తి భౌతికంగా దూరం అవడం దురదృష్టకరం అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.

## పేదల ఇండ్లను కూల్చొద్దు

**-అన్ని హక్కుపత్రాలున్నా కూలుస్తామని అధికారుల నోటీసులు**

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి**

*మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*



మున్సిపాలిటి పరిధిలో గత 30 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు కట్టుకొని పేద ప్రజలు నివసిస్తున్నారని అన్ని హక్కు పత్రాలున్నా ఇప్పుడు వారి ఇండ్లు కులుస్తామని అధికారులు నోటీసులు ఇచ్చారని వారి ఇండ్లను కూల్చొద్దని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. శనివారం స్థానిక గుండ్లకుంట కాలనీలో సిపియం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చీపిరి యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు జీవో నెంబర్ 58 కింద ఇండ్ల పట్టాలతో పాటు ఇంటి నెంబర్లు కూడా వచ్చాయని, రేషన్‌కార్డులు, ఆధార్, ఓటరు కార్డులు ఇలా అన్ని హక్కుపత్రాలు ఉన్నా వారి ఇండ్లను కూలుస్తామని నోటీసిలు వచ్చి వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. మానుకోటలో వేల ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని వాటిని ప్రభుత్వం స్వాదీనపర్చుకోవాలన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తొలగించుటకు 12లక్షలు మంజూరు

*బయ్యారం, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*



మండలంలోని జగ్గుతండా గ్రామంలో 11కెవవి విద్యుత్ తీగెలు ఇంటి పై నుండి వెళ్తుండడంతో వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే విద్యుత్ తీగెలను తొలగించాలని సింగిల్ విండో చైర్మన్ మధుకర్‌రెడ్డి కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య తీగెలను పరిశీలించి వాటిని తొలగించుటకు డిఎంటిఎఫ్‌టి నిధుల ద్వారా రూ.12లక్షల మంజూరు చేశారు. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని చోక్లతండాకు చెందిన మాజీ వార్డు సభ్యుడు తేజావత్ సురేష్ అనారోగ్యంతో మరణించిగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేష్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని అన్నివిధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, భూక్య ప్రవీణ్‌నాయక్, రాము, వెంకటపతి, నర్సయ్య, నాగరాజు, వీరస్వామి, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలి

**-జిల్లా వైద్యాధికారి మురళిధర్**

*మరిపెడ, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*



వసతి గృహాల్లోని పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శని వారం మున్సి పాలిటి పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజిని వైద్యసిబ్బందితో కలసి తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు, గదులు, వంటశాల, స్టోర్‌రూం, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే వర్కర్‌లు శుభ్రత పాటించాలన్నారు. పిల్లలకు ఏమైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, సూపర్‌వైజర్ కృష్ణ, సి రి, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి**

*మరిపెడ, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామం మర్రిగూడెంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. సుమారు 2500మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పగటిపూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని దోమల బారిన పడకుండా తగు జాగ్రత్త వహించాలన్నారు. మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగాల బారిన పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చుని, సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి తరుణి, సంస్థ కోఆర్డినేటర్ బజ్జూరి ఉపేంద్ర, డొనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి, మాధవి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఉష, సమ్మక్క, వీరభద్రం, కారోబార్ యాదగిరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కులం పేరుతో దుషించిన వ్యక్తిపై కేసు నమోదు

*మహబూబాబాద్, సెప్టెంబర్21, ప్రభాతవార్త:*

కులం పేరుతో దుషించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటి కేంద్రంలోని మిలటరి కాలనీకి చెందిన పిడుగు శ్రీను తన ఇంటి ఎదుట గణపతి విగ్రహాన్ని ఎలా నెలకొల్పారని అదేకాలనీకి చెందిన నునావత్ వంశీ భార్యను కులం పేరుతో దూషించి వంశీపై దాడిచేశాడు. గాయాల పాలైన వంశీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవ'

*నెల్లికుదురు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



భాతర ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ మిషన్ చొరువతో చేపట్టిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం ముఖ్యోద్దేశ్యం పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాద్యత అనే భావనను బలోపేతం చేస్తు గాంధీ జయంతిని పురష్కరించుకుని వారం రోజులపాటు, రోజు ఓ కార్యక్రమాన్ని చేపట్టే ప్రత్యేకమైన కార్యక్రమమే 'స్వచ్ఛతా హీ సేవ'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మర్సకట్ల అనీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాం చట్టు పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించిన అనంతరం మాట్లాడుతూ....యువత దేశభక్తి పెంపొందించుకోవాలని, దేశ భవిష్యత్ తరగతి గదిలోనే రూపు దిద్దుకోవడం అనేది ఎంత నిజమో, చదువుతోపాటు ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం)తో యువత సమజానికి హితమైన కార్యక్రమాలు చేయడం అంతే ముఖ్యం అన్నారు. యువత చెడు మార్గాలను అన్వేషించకుండా క్రమశిక్షణతో మహానీయుడు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు పొవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు అద్యాపక, అద్యాపకేతర బృందం తదితరులుపాల్గొన్నారు.

## పాలకులు హామీలను అమలు చేయాలి

*దంతాలపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పాలకులు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని దాట్ల గ్రామ మహసభ కొమ్మినేని వెంకట్రాం నర్సయ్య అధ్యక్షతన ముఖ్య అతిథిగా విచ్చేసిన అలవాల వీరయ్య మాట్లాడుతూ...ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఏటా రెండు కొట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర అమలు చేయడం లేదని, ఎన్నికలప్పుడు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, ఎండి యాకుబ్, రాజన్న, బోరస్వామి, నాయకులు వెంకటయ్య, లింగయ్య, పద్మ, భవాణి తదితరులు పాల్గొన్నారు.

## గుడంభా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని లాలు తండాలో శనివారం నాటుసార స్థావరాలపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 10లీటర్ల నాటుసార, 400లీటర్ల బెల్లం పానకంను ద్వంసం చేసి ఒక్కరిని బైండోవర్ చేసినట్లు తెలినారు. ఈ దాడుల్లో ఎస్సై రాజేశ్వరీ, సుధాకర్, నరేష్, మల్లిఖార్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలుపవాహానం సీజ్

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



అక్రమ కలప రవాణాను చేస్తున్న వాహానాన్ని సీజ్ చేసినట్లు తొర్రూరు రేంజ్ ఎఫ్అర్ఐ రేణుక తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి....అక్రమంగా కలపను తరలిస్తున్నారనే సమాచారంతో కేసముద్రం నుండి తొర్రూరు వైపు మామిడి కలుపతో వెళ్తున్న డిసిఎం వాహనాన్ని మడిపల్లి శివారు అకేరువాగు బ్రిడ్జి సమీపంలో పట్టుకున్నట్టు తెలిపారు. పట్టుకున్న కలుపను ఇనుగుర్తి రేంజీ కార్యాలయానికి తరలించామని, డ్రైవర్ సుబాష్‌ను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఅర్ఓ సక్రం, నార్తు జోన్ ఎఫ్బిఓ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నీర్మాల గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

*దేవరుప్పుల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



మండలంలోని నీర్మాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది గ్రామంలో జ్వరం, జలుబు, బీపీ, షుగర్ తో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అదేవిధంగా ప్రజలు సీజనల్ వ్యాధులు అనగా టైఫాయిడ్, మలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూవ్యాధులు ప్రబలకుండా ఇంటిచుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీటి నిల్వలు లేకుండా చూసుకొని దోమల అభివృద్ధిని అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ జెస్సిక, ఎఎన్ఎంఎస్ సుజన, కవిత, ఆశాలు పద్మ, శారద పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

*పాలకుర్తి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ, మండల, పట్టణ పద్మశాలీసంఘం , స్వాతంత్ర సమరయోధుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సోమేశ్వర్, కాటబత్తిని రమేష్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, చిరంజీవి, సోమన్న, ఉప్పలయ్య, కృపాకర్, పుల్లయ్య, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ఎంతో ముప్పు ఏర్పడుతుందని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి రాజకుమారి అన్నారు. స్వచ్ఛతాహిసేవా వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అడపాల ప్రసాదరావు ఆద్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, గొనేసంచులను వాడాలని నినాదాలు చేస్తు వాలీంటరిలతో ప్రధాన వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహాశీల్దార్ బజార్ ఏరియాలో రహదారులపై ఉన్న చెత్త, ప్లాస్టిక్,లను ఏరివేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు కొన్నింటితో వాతావరణం కాలుష్యం అవుతుందని, ప్లాస్టిక్‌తో వాతావరణం మరింత కలుషితం అవుతుందని, కాని తినే ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కలుషిత రహిత సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు నడుంబిగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు వేముల రవీందర్, గొడుగు సోమన్న, సిహెచ్ సత్యనారాయణ, బాణోత్ జోగ్యా, తోట నాగేశ్వరావు, డాక్టర్ యు. శ్రీనివాస్, సుజాత, రాంబాబు, లక్మలాల్, స్రవంతి, సంధ్య, నాన్‌టీచింగ్ జిబ్బంది అంబేద్కర్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య, విద్యార్థులు, తదితరులున్నారు.




# తొర్రూరు వార్త

## గర్భిణీస్త్రీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*




కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుదలకు గర్భిణీలు, పిల్లలకు పాలు పౌష్టికంగా అందుటకు బాలింతలు సరియైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని డోర్నకల్ ప్రాజెక్టు అధికారిణి లక్ష్మీ అన్నారు. పోషకాహార వారోత్సవాలను పురష్కరించుకొని డోర్నకల్ ప్రాజెక్టు పరిధి గోపాలపురం సర్కిల్ పినిరెడ్డిగూడెంలోని అంగన్‌వాడి కేంద్రంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆమే సర్కిల్ సూపర్‌వైజర్ సంపూర్ణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమే పసుపు కుంకుమలు, పండ్లు, గర్భిణీస్త్రీలకు అందించి సామూహిక సీమంతాలు నిర్వహించారు. విద్యతో పాటు పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారం నిత్యం తీసుకోవాలని, పౌష్టికాహారం దేశానికి వెలుగు లాంటిదన్నారు. పోష్టిక ఆహారం, చిరుదాన్యాల యొక్క ప్రాముఖ్యతను వివరించి తగు సలహా, సూచలు చేశారు. కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ పౌండేషన్ మండల కమ్యూనిటి మొబిలైజర్ రమేష్ మాట్లాడుతు అవగాహన లోపంతో బాల్యవివాహాలు చేసుకొని ఆరోగ్యపరంగానే కాకుండా అన్ని విధాలుగా ఎంతో నష్టాన్ని అనుభవించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని బాల్యవివాహాలు చేసుకోరాదని, ప్రోత్సహించరాదని బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్కిల్ సూపర్‌వైజర్ సంపూర్ణ, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మండల కమ్యూనిటి మొబిలైజర్ రమేష్ అంగన్‌వాడి టీచర్లు, అంగన్‌వాడిలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులున్నారు.

## పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*



ఉరుము, మెరుపులతో కురిసిన అకాల వర్షంతో పిడుగు పాటుకు గురై మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రైతుసంఘం మండల కార్యదర్శి రాగం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మద్యాహ్నం ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు పాతపోచారం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లం ప్రవీణ్ మృతి చెందడం తల్లి కోటేశ్వరీ తీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతుందని ఈసంఘటన బాధాకరమైన విషయమన్నారు. ప్రకృతి విపత్తు కింద కుటుంబానికి 25లక్షలు ఎక్సిగ్రేషియా అందించాలని, అంతేకాకుండా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న తల్లికి ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించి ప్రాణాలను నిలపాలని, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## రెడ్‌స్టార్ యూత్ ఆద్వర్యంలో విఘ్నేశ్వరుడి శోభయాత్ర

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*

వినాయక చతుర్థిని పురష్కరించుకొని మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో గణేష్‌మండపంలో విఘ్నేశ్వరుడిని ఏర్పాటు చేసి 14రోజుల పాటు నిష్టగా పూజలు నిర్వహించి శనివారం రెడ్‌స్టార్ యూత్ ఆద్వర్యంలో శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ మండపం వద్ద ఆనవాయితీగా ఉట్టికట్టే కార్యక్రమాన్ని పిల్లలు, యువత, కమిటి సభ్యులు, గ్రామస్తులు, కలిసి కోలాహలంగా సంబురాలు చేశారు. గణపయ్య విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో గ్రామంలో శోభయాత్ర నిర్వహించి స్థానిక కొండలమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో రెడ్‌స్టార్ యూత్ సభ్యులు, కమిటి సభ్యులు, యువత, గ్రామపెద్దలు, తదితరులున్నారు.

## అటవీశాఖ క్రీడోత్సవాలకు బృందాల ఎంపిక

*గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రీడోత్సవాలలో పాల్గొనేందుకు జిల్లాస్థాయి బృందాల ఎంపిక కార్యక్రమాన్ని శనివారం గూడూరు మండల కేంద్రంలో ప్రారంభించారు. తొలుత ఈనెల 29, 30 తేదీల్లో బద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించే జోనల్ స్థాయి ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనేందుకు జిల్లా బృందాల ఎంపికకు శ్రీకారం చుట్టారు. జిల్లా పరిధిలోని అటవీ ఉద్యోగులు వారం రోజుల పాటు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ క్రీడలతో పాటు అథ్లెటిక్స్‌లో, మార్చ్‌ఫాస్ట్‌లో కూడా ఇక్కడ తర్ఫీదు పొందనున్నారు. ఈ ఎంపిక ప్రక్రియను స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వన్యప్రాణి విభాగం గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. తొలుత మార్చ్‌ఫాస్ట్ ప్రాక్టీసింగ్ నిర్వహించిన అనంతరం క్రీడల సాధన ప్రారంభించారు. జిల్లా స్థాయి నుండి ఎంపికై జోనల్ స్థాయిలో పాల్గొననున్న బృందాలు తమ ప్రతిభను ప్రదర్శిస్తే వచ్చే నెల 5 నుండి



నిర్వహించే రాష్ట్ర క్రీడల్లో, అక్కడ ఎంపికైతే నవంబర్‌లో చత్తీస్‌ఘడ్‌లో నిర్వహించే జాతీయస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం, మహబూబాబాద్, తొర్రూరు ఎఫ్ఆర్వోలు సురేష్, వజాద్, శ్రీనివాసన్, సువర్చల, రేణుకలతో పాటు పలువురు డిఆర్వోలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సంస్థలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

*గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) లెనిన్ వత్సల్ టొప్పో శనివారం గూడూరు మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా తొలుత మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఎసి పలు కార్యక్రమాల అమలు గురించి ఎంపిడిఓ వీరస్వామితో సమీక్షించారు. అనంతరం పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున బిసి బాలుర వసతిగృహం, గొల్లగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాలికల వసతిగృహాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆ సమయంలో హెచ్‌డబ్ల్యుఓలు అందుబాటులో లేకపోవడంతో సిబ్బందితో మాట్లాడారు. బిసి హాస్టల్‌లో జ్వరం వస్తుందంటూ పాఠశాలకు వెళ్లకుండా ఉన్న కొంతమంది విద్యార్థులతో ఎసి మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొల్లగూడెంలో ప్రభుత్వ పథకం ద్వారా నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. అక్కడి నుండి అడిషనల్ కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను కలియదిరిగి వైద్యులతో మాట్లాడారు. హాజరు రిజిష్టర్లను



తనిఖీ చేసి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల కొరత గురించి ఆసుపత్రి సూపరిండెంట్ వీరన్న ఎసికి వివరించారు. ఈ సందర్భంగా ఎసిని కలిసిన స్థానిక మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్ గూడూరు సిహెచ్‌సిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

*గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ గుంటక వినయ్ ఇటీవల మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు. అసోసియేషన్ వారు కుటుంబ భరోసా పేరుతో నిర్వహిస్తున్న స్కీం కింద రూ.1.60 లక్షల చెక్కును శనివారం ఫోటోగ్రాఫర్ కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నీలం రమేష్, బొమ్మోజు వెంకన్నచారి, కోషాధికారి గంగుల యాదగిరి, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన లక్ష్మణ్, అజ్మీర వెంకట్, కోషాధికారి ప్రభాకర్‌లతో పాటు పలువురు అసోసియేషన్ ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## తుడుందెబ్బ బంద్ విజయవంతం

*గంగారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళ అత్యాచార ఘటనను నిరసిస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ శనివారం గంగారం మండలంలో విజయవంతమైంది. బంద్ సందర్భంగా మండలంలోని పలు దుకాణాలు, పెట్రోల్‌బంక్‌లు, ఇతర వ్యాపార సంస్థలు మూసి ఉంచారు. ఈ మార్గంలో బస్సులు నడవలేదు. తుడుందెబ్బ నాయకులు బంద్‌ను పర్యవేక్షించి విజయవంతం చేసారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గంగారం ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా ముగియడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి

*కేసముద్రం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి వర్ధంతి వేడుకలను శనివారం కేసముద్రంలో నిర్వహించారు. పద్మశాలి సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య మాట్లాడుతూ స్వరాజ్య పోరాటం నుండి స్వరాష్ట్ర పోరాటం వరకు ప్రధాన భూమిక పోషించిన లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు మామిడాల శ్రీనివాస్, సామల ఉపేందర్, అనుమాండ్ల సమ్మయ్య, సామల లోఈ్మనారాయణ, మాద కుమార్, బత్తుల కృష్ణ, రాపోలు శ్రీనివాస్, బత్తుల వీరన్న, సాంబమూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల కమిటీ అధ్యక్షుడిగా సదయ్య

*గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్స్ సంఘం మండలశాఖ అధ్యక్షుడిగా గూడూరు ఎఫ్ఎ ఉల్లిరావుల సదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎఫ్ఎల సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక చేపట్టారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షురాలిగా జాటోతు సుగుణ, ప్రధాన కార్యదర్శిగా జాటోతురవి, కోషాధికారిగా సింగుడాల సునిత, సహాయ కార్యదర్శిగా భూక్య వీరన్న, గౌరవాధ్యక్షుడిగా బానోతు శంకర్‌నాయక్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## డిఆర్‌డిఓ సమీక్షా సమావేశం

*గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఐకెపి సిబ్బందితో డిఆర్‌డిఓ మధుసూధన్‌రాజు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పనుల ప్రగతిపై డిఆర్‌డిఓ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను, పెండింగ్ రిపోర్టులను వెంటవెంటనే క్లియర్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, ఎపిఎం రవీందర్, ఎపిఓ బన్సీలాల్, టిఎలు, ఎఫ్ఎలు, సిసిలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ

*కేసముద్రం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ఉద్యమకారులు ఆ తర్వాత సమావేశమై మండల కమిటీ ఎన్నిక ప్రక్రియ చేపట్టి ఏకగ్రీవం చేసుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా చాగంటి కిషన్, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్, కోషాధికారిగా దామెరకొండ ప్రవీణ్‌కుమార్, గౌరవ సలహాదారులుగా గుగులోతు దస్రునాయక్, కన్న యాకయ్య, ఎడ్ల అశోక్‌రెడ్డి, కొమ్మన్న, రవీందర్‌గౌడ్, రామ్మూర్తి, బట్టు శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌స్టాలిన్‌లను ఎన్నుకున్నారు. మండలశాఖ ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా, సభ్యులుగా మరో 26 మందిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులందరినీ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని డిమాండ్ చేసారు. అమరవీరుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించడంతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఇండ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, నెలకు రూ.25వేల పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేసారు. ఉద్యమకారులందరికీ ధృవీకరణ పత్రాలు, ఐడి కార్డులు జారీ చేయాలని కోరారు.



## పంచాయతి ఎన్నికలపై బిఆర్ఎస్ సమీక్ష

*గూడూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న పంచాయతి ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణపై చర్చించారు. ఈమేరకు స్థానిక బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశమైన ఆ పార్టీ గ్రామ, మండల నాయకులు పంచాయతి ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని తీర్మానించారు. ప్రతి కార్యకర్త స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు సంసిద్ధుడై సైనికుడిలా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, ఆ దిశగా పార్టీ నాయకత్వం ముందుకు సాగాలని నిర్ణయించారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లతో పాటు నాయకులు రహీంపాషా, కటార్‌సింగ్, రాంచందర్, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణకై ప్రత్యేక బృందాలు



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిసిపిఎన్డిటి యాక్ట్‌ను పక్కగా అమలు చేయడం కోసం ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీతో కలసి మాట్లాడుతూ ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబందిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మండల, డివిజన్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి 15రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలు, కబ్జాలను కట్టడి చేయాలన్నారు. పి.సి.పి.ఎన్డిటి యాక్ట్‌ను పక్కాగా అమలు చేయుటకు సంబందిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్యకేంద్రాలు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సర్వేలు చేయాలన్నారు. లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కగా రిజిస్ట్రేషన్ అయిన ఆసుపత్రులు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని నిత్యం పోలీస్, రెవెన్యూ, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది నర్సింగ్ హోమ్‌లు, స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఆర్‌ఎంపి, పిఎంపిల ద్వారా వివరాలు సేకరించాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో, ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎస్.ఈ నరేష్, నర్సింహమూర్తి, అయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేశాఖ అధికారులు పనితీరును మెరుగుపర్చుకోవాలి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సర్వేశాఖ అధికారులు పనితీరును మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో సంబంధిత సర్వేశాఖ అధికారులు, సిబ్బందితో సర్వే పనులపై శనివారం కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ సర్వేచేయాల్సిన పనులలో జాప్యం తగదని, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రోజువారీ లక్ష్యాలను రూపొందించుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు కోర్టు కేసుల వరకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. సర్వే చేపట్టి నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని, జనగామలో పెండింగ్ ఎక్కువగా ఉందన్నారు. వచ్చేనెల అక్టోబరు 21వ తేదీలోగా సర్వేలన్నీకూడా పూర్తిచేయాలన్నారు. గూగుల్‌షీట్ రూపొందించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, టీఎం 33లో ప్రభుత్వ స్థలాలు, కాలువలు, వక్ఫ్‌బోర్డ్, ఆబాది లే గాక ఎఫ్‌టీఎల్ పరిధిలోని చెరువులు, కుంటలు సర్వేచేసి నివేదిక ఇవ్వాలన్నారు. సమీక్ష సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు మన్యంకొండ, ఉపసర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భూసేకరణ పనులను వేగవంతం చేయాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కన్వేయర్ కెటిపిపి పరిశ్రమకు బొగ్గు రవాణాకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానాకి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, కేటీపిపి భూముల సరిహద్దుల ఏర్పాటు, తాడిచర్ల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్‌కో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..తాడిచర్ల నుండి గణపురం మండలంలోని చెల్పూర్‌లోని కేటీపిపికి కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు 17కిలోమీటర్లకు 133ఎకరాల భూమి సేకరణ చేయల్సి ఉండగా సుమారు 14కిలోమీటర్లు భూసేకరణ జరుగిందని తెలిపారు. భూనిర్వాసితులకు పరిహారం అందించామని మిగిలిన 3.5కిలోమీటర్ల వరకు భూసేకరణను వేగవంతం చేసేందుకు సీ పల్లి, కొంపల్లి గ్రామాల మీదుగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ జరుపాలని తెలిపారు. కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్టు నుండి కేటీపిపి వరకు ఏర్పాటు చేయబోయే మరొక కన్వేయర్ బెల్ట్ కోసం సేకరించిన భూమిని ఆక్రమణ కాకుండా సర్వే నిర్వహించి భూములకు సరిహద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెన్స్ అసైండ్ భూములకు ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేటీపిపి నిర్మాణంలో భూములు కోల్పోయిన దుబ్బపల్లి గ్రామాన్ని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద తాడిచర్ల భూనిర్వాసితులకు ఇంటి స్థలాలు అందించడానికి చర్యలు చేపట్టాలని. కాపురం గ్రామం వద్ద అబాది–భూమి 6.31ఎకరాలు కోసం అవార్డు చేయాలని తెలిపారు. సమావేశంలో భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్, కేటిపిపి సిఈ సిద్ధయ్య, తహాశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హన్మకొండ జిల్లా బ్యూరో– ప్రభాతవార్త:

లోక్ అదాతల్ ద్వారా తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవచ్చని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మాలా గీతాంబ, హనుమకొండ ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి అన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శనివారం రోజున జాతీయ లోక్ ఆదాలత్‌ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలసిందిగా విజ్ఞాప్తి చేశారు. ఈ జాతీయ లోక్ ఆధాలత్‌లో రాజీపడదు క్రిమినల్, సివిల్ కేసులు, భూతగదాల కేసులు, మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్సు, ఎలక్ట్రిసిటీ, చీట్‌ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ట్రాఫిక్ ఈ–ఛాలన్ కేసులు, ప్రీ–లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగికారంతో పరిష్కరించుటకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ, తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్దం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసులు వివరాలను సంబంధిత కోర్టులతో తెలియపరిచి, రాజీకుదుర్చుకొని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదాలతోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటి వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1477 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులను నోటీసులు జీరీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ 1366, ఎన్ఐయాక్ట్–19, ఎంఎసిటి–55, ల్యాండ్ అక్విజిషన్–04, మనీ రికవరీ–09, ఆదర్ సివిల్–44, ప్రీ–లిటటేషన్ ఎలక్ట్రిసిటి కేసులు–212 అని తెలిపారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1044 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్–737, ఎన్ఐయాక్టు–74, ఎం.ఎ.సిటి–47, బ్యాంకు రికవరీ–18, వివాహ సంబంధిత– 76, అదర్ సివిల్–92, ప్రీ–లిటిగేషన్ బ్యాంక్ కేసులు–747, బీఎస్‌యన్‌ఎల్ కేసులు–269అని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5గంటలలోపు ఏ రోజైనా రాజీ కుదుర్కుఉనేలా ప్రీ–లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రీలోక్ అధాలత్‌లో ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగికారంతో పరిష్కారించుటకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అధాలత్, ప్రీ–లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైనను, సందేహాలకైననూ, ఏదేని, న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవల్సిందిగా తెలియజేస్తున్నారు.




విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## బాలికలు విద్యతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలి

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*




బాలికలు తమహక్కుల గూర్చి తెలుసుకొని ఆహక్కులను అందరు సద్వినియోగం చేసుకోవాలని బాలికలు విద్యతో పాటు సమాజంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మహేశ్వరీ సూచించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాద్యాలు జోగయ్య అద్యక్షతన బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు సమాజంలో అమ్మాయిలను, అబ్బాయిలతో సమానంగా చూడాలని, విద్యతో పాటు సమాజంలో అన్నిరంగాల్లో సమానంగా ఎదుగుదలకు ముందుండాలన్నారు. బాలికలు నిత్యం పోషకాఆహారం తీసుకొని భవిష్యత్‌లో ఆరోగ్యంగా గొప్పగా ఎదగాలని సూచించారు. సమాజంలో ఎక్కడికి వెళ్ళినా ఆత్మస్థైర్యంతో మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. బాలికల తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తవారితో, ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌ల పట్ల చాల జాగ్రత్తగా ఉండాలని పిల్లల అక్రమ రవాణ తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, పిల్లల అక్రమ రవాణా, ఫోక్సో చట్టాలను, వ్యక్తిగత పరిశుభ్రతల గూర్చి అవగాహన కల్పించడమే కాక బాలికలు ఆపదలో ఉన్నా, ఆపద పొంచిఉన్నా హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 100, 1930 లకు కాల్‌చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది మహేశ్వరీ, నలమాస అరుణ, సంధ్యారాణి, విద్యార్థినీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

*గార్ల, సెప్టెంబర్21 ప్రభాతవార్త:*



ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగపాటుకు గురై మృతిచెందిన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మండల పరిధి పాతపోచారం గ్రామంలోని పిడుగుపాటుకు మృతిచెందిన ప్రవీణ్ మృతదేహాన్ని మండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, నాయకులతో కలిసి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, భూక్య నాగేశ్వరావు, కోలకుమార్ గౌడ్, మన్నేపల్లి సైదయ్య, మన్నేపల్లి వెంకయ్య, లింగాల నాగేశ్వరావు, సురేష్, వెంకటేశ్వర్లు, నాగార్జున, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## బతుకమ్మ ఉత్సవాల స్థలాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

*చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలలో అక్టోబర్ 10న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాల కోసం కేటాయించిన స్థలాలను జడ్పీ సీఈఓ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ శనివారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టేలా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాల కోసం కేటాయించిన స్థలాలను ఆమె స్వయంగా పరిశీలించారు. మండల వ్యాప్తంగా స్థలాలను గుర్తించి, పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆమె వెంట ఎంపిడిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో కీలక పోస్టులన్నీ ఖాళీ..!

### -ఇంచార్జ్ అధికారులతో ముందుకు సాగని అభివృద్ధి

*చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*




మండలంలో కీలకమైన కార్యాలయంలో ప్రధాన పోస్టులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మండల అభివృద్ధికి కీలకంగా పని చేసే కార్యాలయం ఇంచార్జ్ అధికారులతో ముందుకు సాగడం లేదని విమర్శలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. కార్యాలయంలో పనిచేసే ఎంపిడిఓ జయశ్రీ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో ఆమె స్థానంలో ఎంపిఓ రామకృష్ణకు ఎంపిడిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటు ఎంపిఓగా బాధ్యతలతో పాటు ఎంపిడిఓగా రామకృష్ణ అదనపు బాధ్యతలు చేపడుతూ, అదనంగా మొగుళ్లపల్లి మండలం ఎంపిఓ బాధ్యతలను సైతం మోస్తూ అనేక పని భారాన్ని మూటగట్టుకున్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీరాజ్ ఏఈగా ఇక్కడ పని చేసిన తిరుపతిని జిల్లా కేంద్రానికి తరలిస్తూ ప్రమోషన్ ఇవ్వడం వల్ల కీలకంగా వ్యవహరించే పోస్టు ఖాళీగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పోస్టు ఖాళీగా ఉండడం వల్ల టేకుమట్ల ఏఈ హరీష్‌కు అదే అదనపు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ఇక్కడ సూపరిండెంట్‌గా పనిచేసే ఎండి హుస్సేన్‌కు మొగుళ్లపల్లి మండల ఎంపిడిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఏపిఓ అలీంకు సైతం మొగుళ్లపల్లి మండల ఏపిఓగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంచార్జ్ అధికారుల మూలంగా మండలంలో అభివృద్ధి కుంటుపడుతుందని మండల ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. గత ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద మండలంగా గుర్తింపు పొందిన చిట్యాల మండలానికి నేడు ఆదరణ కరువు అవుతుందని వాపోతున్నారు. అన్ని శాఖల అధికారులు ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోలేని దుస్థితిలో ఉన్న మండలానికి ఇంచార్జ్ అధికారుల మూలంగా మండలం మరింత వెనుకబడే ప్రమాదం ఉందని రాజకీయ నాయకులు, మేధావులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు మండలంలో ఖాళీగా ఉన్న కీలకమైన పోస్టులను భర్తీ చేసి మండలాభివృద్ధికి సహకరించాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

## ఏవైఎస్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

*చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



మండలకేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఏవైఎస్ మండల అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగేంధర్‌లు హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన మహనుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. క్విట్ ఇండియా, గైర్ ముల్కి ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన మహయోధుడని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గుర్రం తిరుపతి, ఏకు కిషన్, కొర్రి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ భూములను విజిలెన్స్ సర్వే

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్శిటీలో భూముల సర్వేలను జీడబ్ల్యుఎంసీ సర్వే విభాగం విజిలెన్స్ విభాగం, కేయూ అధికారులు అందరు కలిసి శనివారం సర్వేను నిర్వహించారు. 214, 60భూముల సర్వే నంబర్లలో బౌండరీలను గుర్తించారు. ఈకార్యక్రమంలో కాకతీయ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు పుల్లూరి సుధాకర్, అనితరెడ్డి, డాక్టర్ చిర్ర రాజు, అభివృద్ధి అధికారి వాసుదేవరెడ్డి, విజిలెన్స్ అధికారులు ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగకరం

### -మహాముత్తారం తహశీల్దార్ శ్రీనివాస్

*మహాముత్తారం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*




మహాముత్తారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎస్‌జిఎఫ్ క్రీడలను నిర్వహించారు. కార్యక్రమానికి మహాముత్తారం తహశీల్దార్ శ్రీనివాస్, విద్యాధికారి దేవా నాయక్‌లు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో శారీరక ధృడత్వం కలుగుతుందని అన్నారు. చదువు విజ్ఞానానికి ఉపయోగపడితే శరీర ధారుడ్యం శక్తినిస్తుందని అన్నారు. ఇవి రెండు కూడా మానవుని యొక్క జీవన విధానానికి చాలా తోడ్పాటునందిస్తాయన్నారు. వీటిని నిర్లక్ష్యం చేసినట్లయితే అనేక అవస్థలకు గురి కావడం ఖాయమన్నారు. కావున ప్రతి విద్యార్థి కూడా శ్రద్ధగా చదువుకొని, సమయానుకూలంగా ఆటలు ఆడుకునే విధంగా అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యా నోడల్ అధికారి సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుద్య ప్రకాష్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హట్కర్ దేవ్‌సింగ్, మీనాజీపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బోడ సుమలత, తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జాలోత్ రాంసింగ్, మంజుల, రజిని, జ్యోతి, జయ మధూకర్ రావు, రఘుపతి రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్‌ఫర్సన్ శైలజ, ఫిజికల్ డైరెక్టర్‌లు శ్రీలత, మమత, జితేందర్, భానుప్రకాష్, జయపాల్, భారతి, రాజబాబు, ఎస్‌జిఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సహించం

### - ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు

*రాయపర్తి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత, ప్రధాన ప్రతిపక్షనాయకుడు రాహుల్‌గాంధీపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని ఎస్సీ సెల్ వరంగల్‌జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు హెచ్చరించారు. రాహుల్‌గాంధీపై తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. రాహుల్‌గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరకు పట్టినగతే పడుతుందని బహిరంగ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియాగాంధీ క్రియాశీల పాత్ర పోషించారని గుర్తుచేశారు. దానికి గౌరవ సూచకంగా మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ సమేతంగా సోనియాగాంధీ ఇంటికి వెళ్లి నాడు ఆశీర్వాదం తీసుకొని కృతజ్ఞతగా మరిచి నేడు రాజీవ్‌గాంధీ విగ్రహం తొలగిస్తామంటారా అని ప్రశ్నించారు. ప్రజానాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తారా అన్నారు. రాజీవ్‌గాంధీ కుటుంబం వల్లే ఈరోజు కేసీఆర్ కేటీఆర్, హరీష్‌రావు, కవిత పదవులు అనుభవిస్తున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. హింసను ప్రేరేపించేలా నేరపూరితమైన వ్యాఖ్యలు చేసిన తన్వీందర్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని బాబు డిమాండ్ చేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :*



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రతీ శనివారం నిర్వహించే పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంబీఏ విభాగం పరిసర ప్రాంతాలలో ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ విద్యార్థులచేత చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యసుంకరి జ్యోతి తెలిపారు. విద్యార్థులలో సామాజిక సేవాధృక్పథాన్ని పెంపొందించడం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని, కళాశాలలో ప్రతీ శనివారం పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగం అధ్యాపకులు డాక్టర్‌ప్రసాద్, డా.సురేష్, డా.గిరిప్రసాద్, డా.సోమశేఖర్, డా.రమేష్ యాభైమంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.